సైబర్ నేరాలు, గంజాయిపై ఉక్కుపాదం..



16లో...




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 10, ఆగస్టు 2026 | 16 పేజీలు


# అధైర్య పడొద్దు అండగా ఉంటా..







- -నా కుడి భుజం పెద్ది
- -పెద్ది అంటే ఒక ఉద్యమ గని
- -పెద్ది కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ సీఎం కేసీఆర్
- -పెద్ది కుటుంబ సభ్యులను ఓదార్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో/నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పెద్ది సుదర్శన్ రెడ్డి నా కుడి భుజం పెద్ది అంటే ఒక ఉద్యమ కనిక పార్టీకి ఈ ప్రాంతానికి ఆయన లేని లోటు తీర్చలేనిదని అధైర్య పడొద్దు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెద్ది కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మలిదశ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో అస్వస్థత గురై మృతిచెందగా ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని పెద్ది దశ దినకర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందుగా పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు శ్రద్ధాంజలి ఘటించారు.

2 లో..



2 లో..

# ప్రభుత్వాసుపత్రి ఆవరణమే అవస్థల కేంద్రం

- బురద, దుర్వాసనతో పాటు పెరిగిపోతున్న దోమలు..
- రోగులు, బంధువుల ఆవేదన
- వర్గపోరుతో ఇబ్బందులు పడుతున్న రోగులు
- సూపరింటెండెంట్ స్పందించాలని విజ్ఞప్తి

**వర్ధన్నపేట/ఆగస్టు 09 ప్రభాత వార్త :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రత కారణంగా రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి గార్డెన్ పరిసరాల్లో బురద పేరుకుపోవడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోందని రోగులు వాపోతున్నారు. దీనికి తోడు ఆసుపత్రి పరిసరాల్లో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని రోగులు, వారి బంధువులు ..



2లో...


# కేసీఆర్‌ను కలిసిన కెప్టెన్..

ఉమ్మడి వరంగల్ బ్యూరో. ఆగస్టు 9.(ప్రభాత వార్త) : తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర కెప్టెన్ లక్ష్మీకాత రావుది. కేసీఆర్ కు కెప్టెన్ ఒక దిక్సూచి . వరంగల్ జిల్లాలో మలి దశ ఉద్యమం జోరుగా సాగుతున్న రోజుల్లో అంతా కెప్టెన్ ఇంటి నుండే వ్యూహ రచన నడిచేది.పబ్లిక్ మీటింగ్ ఉంటే కేసీఆర్ కెప్టెన్ ఇంట్లో ఉండే వారు. అక్కడి నుండే మీటింగ్ సన్నహాలు, కార్యక్రమాలు నడిపేవారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా..







### మొదటి పేజీ తరువాయి..

అనంతరం పెద్ద సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరి ఒక కోటి రూపాయల చెక్కు పెద్ద తల్లి అమృతమ్మకు 25 లక్షల రూపాయల చెక్కును స్వయంగా కేసీఆర్ అందజేశారు. పెద్ది ఇంట్లోకి కేసీఆర్ చేరుకోగానే కుటుంబ సభ్యులు బోరుమని వినిపించడంతో వారందరినీ ఓదార్చి అనునిత్యం పార్టీతో పాటు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. వెంటనే చెక్కులపై సంతకాలు చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే దేయంగా ఉద్యమమే ఊపిరిగా వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టి ఢిల్లీ ప్రభుత్వాన్ని మెడల్వంచిన నాయకులలో నాతోపాటు అగ్ర నాయకులలో ఒకరు పెద్ద సుదర్శన్ రెడ్డి అని ఆయన గుర్తు చేశారు. అనంతరం ధైర్యంగా ఉండండని కుటుంబ సభ్యులకు అభివాదం చేస్తూ భరోసా కల్పించారు. రాజకీయాలకు అతీతంగా వేలదిమంది ప్రజల అభిమానం పొందిన నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ ప్రాంతానికి నిధులు నీళ్ల వ్యవసాయ రంగం కోసం అనునిత్యం తాపత్రయపడిన వ్యక్తి అని దీనికి నిదర్శనం గోదావరి జిల్లాలను రామప్ప నుండి రంగాయ చెరువు మీదుగా పాకాల చెరువుకు నీళ్ల తనను ఒప్పించి తీసుకువచ్చిన అపర భగీరథుడు పెద్ద సుదర్శన్ రెడ్డి అని కెసిఆర్ తెలిపారు. ముందుగా నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. జై పెద్ది జై కేసీఆర్ అంటూ దిక్కులు పెక్కటిల్లెల నినాదించారు. మళ్లీ తెలంగాణ సీఎం మీరే కెసిఆర్ సార్ అంటూ నే జై పెద్ది అమర్ రహే అంటున్న పెద్ది అభిమానులను బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను చూసిన కేసీఆర్ కాసేపు నివ్వర పోయారు. రెండు నిమిషాల పాటు కెసిఆర్ కన్నీటి పర్యంతమయ్యారు,ఓ పక్క పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పెద్దిపై ఉన్న అభిమానం కెసిఆర్ పై ఉన్న నమ్మకం. బిఆర్ఎస్ పార్టీ పై ఉన్న ప్రేమ అభిమానులను పార్టీ కార్యకర్తలను నాయకులను ఆపలేకపోయింది. ఒకానొక దశలో తొక్కిసలాట జరుగుతుందో ఏమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మళ్లీ పోలీసులు అభిమానులను నాయకులను స్థానికులను శాంతపరుస్తూ తోపులాటను నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి. మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీఎంపీ మాలోత్ కవిత,మాజి జెడ్పి చైర్మన్ సాంబారి సమ్మారావు. మాజీ ఎంపీ మాజీ ప్రభుత్వ పద్దుల చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్డి నాయక్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, లింగంపల్లి కిషన్ రావు. రైతు రుణ విమోచన మాజీ రాష్ట్ర చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు. మాజీ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి. మాజీ చీఫ్ విప్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్. మాజీ ఎమ్మెల్యే ఒడుతల సతీష్ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఎనుగుల రాకేష్ రెడ్డి. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య.. మాజీ ఎమ్మెల్యే నన్నెపునేని నరేందర్. మాజీమంత్రి గంగుల కమలాకర్. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి. ఎమ్మెల్యే కలర్ నాగేశ్వర్ రెడ్డి. ఏపూరి సోమన్న. రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి,స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి ఆవరణమే అవస్థల కేంద్రం

### మొదటి పేజీ తరువాయి..

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన తమకు దోమల బెడద మరింత ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### దుర్వాసన మధ్యే భోజనం చేయాల్సి వస్తోందని ఆరోపణ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు భోజనం అందుతున్నప్పటికీ, పరిసరాల్లో నెలకొన్న దుర్వాసన కారణంగా భోజనం చేయడానికి కూడా ఇబ్బందిగా ఉందని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులను పరామర్శించేందుకు వచ్చే బంధువులు సైతం అపరిశుభ్ర వాతావరణం, దోమల బెడద కారణంగా అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### శుభ్రత చర్యలు చేపట్టడంలో నిరక్ష్యమ్లా?

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బురద నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని, అవసరమైన చోట ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మరోవైపు ఆసుపత్రిలో శుభ్రత చర్యలు చేపట్టే విషయంలో సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడం, కొందరు సిబ్బంది వైద్యుల సూచనలను పట్టించుకోకుండా ఎదురు తిరుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆసుపత్రిలో నెలకొన్న అంతర్గత వర్గపోరు ప్రభావం రోగులపై పడుతోందని పలువురు అంటున్నారు.

### సూపరింటెండెంట్ స్పందించాలి

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఆసుపత్రి యాజమాన్యంపై ఉందని రోగులు, వారి బంధువులు పేర్కొంటున్నారు.

ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన బురదను తొలగించి, దుర్వాసనకు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని, దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. సూపరింటెండెంట్ వెంటనే స్పందించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా మార్చడంతో పాటు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, సిబ్బంది మధ్య సమస్యలను పరిష్కరించి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రోగులు, వారి బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**జనగామ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడంతో పాటు 50సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు.జనగామ పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర చెస్ట్‌హాస్పిటల్‌లో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ రజకులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేరిస్తే వారికి సామాజిక న్యాయంజరుగుతుందని, ప్రభుత్వం ఈదిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 50ఏళ్లు నిండిన రజకులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జనగామ పట్టణానికి చెందిన వుల్లెంగల వెంకటేశ్వర్లును తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమితి ఆశయాలసాధనకు, రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని హామీఇచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదునూరి వీరయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు ఎదునూరినరేష్, పట్టణగౌరవ అధ్యక్షుడు వుల్లెంగల రాములు, జిల్లా కార్యదర్శి కొలిపాక రాములు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి యాకలక్ష్మీ, రాష్ట్ర, జిల్లా, మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను కలిసిన కెప్టెన్..

### మొదటి పేజీ తరువాయి..

ఇటీవల కెప్టెన్ వృద్ధాప్యం దృష్ట ప్రవేటు కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి 10వ రోజు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కేసీఆర్ ను కలవడానికి కెప్టెన్ రావడం జరిగింది. ఇద్దరు కలిసి కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలు,పార్టీ పరిస్థులు చర్చించుకున్నారు.ఇరువురి ఆరోగ్య పరిస్థితులు కాసేపు మాట్లాడుతూ ఉండగా అక్కడే ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కుమార్ ను కేసీఆర్ పిలవడం జరిగింది. అప్పుడే అక్కడకు వచ్చిన దయాకర్ రావు ఫోటో కు ఫోజు ఇవ్వడం జరిగింది.మొత్తానికి కేసీఆర్ వరంగల్ జిల్లా పర్యటన లో బాగంగా కెప్టెన్ కలిసి జిల్లా రాజకీయ పరిస్థులు , ఆరోగ్య విషయాలు చర్చకు వచ్చాయి.

# మాజీ సీఎం కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



**దేవరుప్పుల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

బీఆర్ఎస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లికి మాజీ సీఎంకేసీఆర్ వెళ్తున్న సందర్భంగా నెల్లుట్ల బైపాస్‌వద్ద బీఆర్ఎస్ జిల్లానాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌తోపాటు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందర్‌రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలమేరకు దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాలనుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో బయలుదేరి వెళ్లారు. జనగామ జిల్లా లింగాలగణపురం మండలం నెల్లుట్ల బైపాస్ వద్ద కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మినరల్ కాదు... జనరల్

### - పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు

### - యథేచ్ఛగా రసాయనాల వాడకం..

### - వ్యాధుల బారిన ప్రజలు

### - నిబంధనలకు నీళ్లు.. పట్టించుకోని అధికారులు

( పరకాల ప్రభాతవార్త):



పల్లెల నుంచి పట్టణాల వరకు మినరల్ వాటర్ వినియోగం పెరిగిపోయింది. ప్రజలు కొని తాగేనీరు అసలీనా.. నకిలీనా అని తెలుసుకోని పరిస్థితి నెలకొంది. దీనిని ఆసరాగా చేసుకొని మార్కెట్‌లో మినరల్ వాటర్ పేరిట అక్రమ దందాకు తెరలేపారు వ్యాపారులు. వీధికో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తూ.. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నీటి ప్రమాణాలను పరీక్షి ంచాల్సిన అధికారులు నిద్రావస్థలో జోగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరకాల డివిజన్ లో మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. ప్యూరిఫై వాటర్ పేరుతో సాధారణ నీటిని సరఫరా చేస్తూ నిర్వాహకులు ప్రజలను మోసం చేస్తున్నారు. శుభ్రంగా లేని క్యాన్లలో నీటిని నింపి ప్రజలకు అందిస్తున్నారు. ఏ వాటర్ ప్లాంట్ లో చూసిన పాకురు పట్టిన నేల పైపులు డ్రమ్ములు దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో క్యాన్లు విక్రయిస్తూ వేల రూపాయల వ్యాపారం చేస్తున్న నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు మాత్రం పాటించడం లేదు. పరకాల మున్సిపాలిటీతో పాటు మండల గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల వెలిశాయి. కొన్నింటికి అనుమతులు ఉండగా.. మరికొన్ని ప్లాంట్లకు ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయి. వాటర్ లో రుచికరమైన కెమికల్ కలిపి వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నీటిని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇక తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సి న సంబంధిత అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో నిర్వాహకులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా నీళ్లదందా చేస్తున్నారు.

### - నిబంధనలకు తూట్లు....

బ్యూరో ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఎస్ ఎస్ ఐ . ఐ ఎస్ ఐ రిజిస్ట్రేషన్ లతోపాటు కాలుష్యం నియంత్రణ ధ్రువీకరణ పత్రాలతో పాటు మరో 14 రకాల మార్గదర్శకాలు పాటించాల్సి న ఉంటుంది.

### - కానరాని శుభ్రత.....

నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్‌లలో నీటి శుద్ధి జరుగుతున్నట్లు తెలుస్తున్నా కనీసం నీళ్లకు ఉపయోగించే డబ్బాలను కూడా శుభ్రం చేయడం లేదు. వాటినే యథావిధిగా ఉపయోగించడంతో క్యాన్లలో ఫంగస్ ఏర్పడి రోగాల బారిన పడుతున్నారు. ఇళ్లలో కూడా ప్లాంట్ అపరిశుభ్రంగా, ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ల నిర్వహణను కూడా పట్టించుకునే వారే లేకపోవడంతో నిర్వాహకులకు ఇష్టారాజ్యంగా మారింది. నిత్యం ఇళ్లలో వాడే వాటర్ క్యాన్‌లు రూ. 15 నుంచి రూ. 20 వరకు విక్రయిస్తున్నారు. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను అనారోగ్యంపాలు చేస్తుంది.

### - కొరవడిన పర్యవేక్షణ...

వాటర్ ప్లాంట్లలో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నీటి శుద్ధిని పరిశీలించాల్సి ఉన్నా తనిఖీలు జరుగుతున్న దాఖలాలు లేవు. మెడికల్ డిపార్ట్‌మెంట్ నుంచి డిప్లమా పొందిన కెమిస్ట్, మైక్రోబయాలజిస్ట్ ఒకరు తప్పనిసరిగా ఉండాలి. నీటిని శుద్ధిచేసే ముందు, శుద్ధి చేసిన తర్వాత నీటి శాంపిళ్లను పరీక్షించి వచ్చిన రిపోర్టు ఆధారంగా మార్కెటింగ్‌కు తీసుకెళ్లాల్సి ఉంటుం ది. ఎక్కడా కూడా నిబంధనలు పాటించడం లేదు. ప్యూరిఫైడ్ పేరిట విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులే రసాయనాలు కలపడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. క్యాన్ నీటితో అనేక దీర్ఘకాలిక సమస్యలు కూడా వస్తున్నట్లు వైద్య రంగ నిపుణులు చెప్తున్నారు. తనిఖీలు చేయాల్సి న శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారం టే మామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లాస్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లీస్థాయిలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నా రు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారినపడే అ వకాశం ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యు లు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని వా టర్ ప్లాంట్‌లపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చోరీ కేసు ఛేదన

### - ఇద్దరు నిందితుల అరెస్ట్

కాజీపేట మండలం ఆగస్టు 09(ప్రభాతవార్త):



కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తాజా టిఫిన్ సెంటర్, ఆర్ఇసి పెట్రోల్ పంప్ సమీపంలో జరిగిన చోరీ కేసును కాజీపేట పోలీసులు విజయవంతంగా ఛేదించారు. క్రైమ్, నెంబర్.196/2026, అండర్, సెక్షన్, 331(4), 305(ఏ)భారతీయ న్యాయ సంహిత లో ఇద్దరు నిందితులను పట్టుకుని, మొత్తం రూ.1,05,000/ విలువైన చోరీ సొత్తు వాహనాన్ని రికవరీ చేశారు. 18072026 నుండి 24072026 మధ్య కాలంలో తాజా టిఫిన్ సెంటర్ మూసి ఉన్న సమయంలోగుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి విలువైన వస్తువులను చోరీ చేశారు. ఈ మేరకు ఫిర్యాదుదారు పొగళ్ల జనార్ధన్ రెడ్డి, తండ్రి కృష్ణారెడ్డి, వయస్సు 68 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి నెంబర్ 11472, చైతన్యపురి కాలనీ, కాజీపేట, తేదీ 27 072026 సాయంత్రం 6:00 గంటలకు ఫిర్యాదు చేయగా, కాజీపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ఏ1 నీరేటి. అన్వేష్, తండ్రి రాజయ్య, వయస్సు 28 సంవత్సరాలు, షెడ్యూల్ క్యాస్ట్ (మాల), వృత్తి స్విగ్గి డెలివరీ బాయ్, విద్యార్హతలు, ఎం.కం జర్నలిజం నివాసం సింగపూర్, హైదరాబాద్, ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ఏ2 జాడి. రాజేష్, తండ్రి సరయ్య, నివాసం ఇప్పలగూడెం, కాటారం, కరీంనగర్, కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు డబ్బాల్ వద్ద టీ హోటల్ నిర్వహిస్తున్న వ్యక్తిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు సందర్భంగా రూ.20,000/ విలువైన డ్రిల్లింగ్ మిషన్, రూ.5,000/ విలువైన కటింగ్ మిషన్ రూ.40,000/ విలువైన రెడ్మీ టీవీరూ.40,000/ విలువైన హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ బేరింగ్ నెంబర్ టీఎస్02 ఎఫ్ఈ 4793ను రికవరీ చేశారు. రికవరీ చేసిన మొత్తం ఆస్తి విలువ రూ.1,05,000/. కాజీపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ ఆదేశాల మేరకు ఎస్సై, మోనికా రెడ్డి, ఎస్సై, శివ, క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్ వి. క్రాంతి కుమార్, క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్ జి. కుమారస్వామి, ఏఏఓ సల్మాన్ పాషా సహకారంతో కేసును ఛేదించి నిందితులను పట్టుకుని చోరీ సొత్తును రికవరీ చేశారు. కేసును సమర్థవంతంగా ఛేదించి, నిందితులను పట్టుకుని చోరీ సొత్తును రికవరీ చేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, పోలీస్ సిబ్బందిని కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేసినందుకు ఏసిపి ప్రశంసించారు. కేసులో తదుపరి దర్యాప్తు చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.

## అర్హులకు కొత్త పింఛన్లు

### - మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల ఆగస్ట్ 9 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని పురపాలక సంఘం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే చర్యలు చేపట్టిందని అన్నారు. హామీల అమలుకు కొంత సమయం పట్టినప్పటికీ, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.12 వేల సాయం, ఉద్యోగాల నోటిఫికేషన్లు, అర్హులైన వారికి కొత్తరేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రెండో విడతలో వృద్ధాప్య పింఛన్లు, బీడీ కార్మికుల పింఛన్లపై ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు చేపడుతుందని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## యువతి అదృశ్యం

### - కేసు నమోదు చేసిన గీసుగొండ.. పోలీసులు...

గీసుకొండ ఆగస్టు 9 ప్రభాతవార్త:

గీసుకొండ మండలంలోని హర్జ్య తండా నివాసి బాదవత్ బాలభ్మర్త : నరసింహ, వయస్సు: 54 సం కులం: లంబాడి వృత్తి: వ్యవసాయం ఫిర్యాదు మేరకు అదృశ్యమైన యువతి కొరకు కేసు నమోదు చేయనైనది. అదృశ్యమైన యువతి వివరాలు:.. బానోతు కీర్తన, 18 సంః సంవత్సరాలు, తండ్రి మోతిలాల్ కులం: లంబాడి. చదువుకుంటోంది ఎత్తు: సుమారు 5.5 ఛాయ: తెలుపుఅదృశ్యమైన సమయంలో ధరించిన దుస్తులు: ఆకుపచ్చ రంగు టాప్, ఎరుపు రంగు ప్యాంటు 03082026రాత్రి సుమారు 11:30 గంటలుకు అదృశ్యమైనది. 03082026న రాత్రి సుమారు 9:00 గంటలకు బాదవత్ బాలమ్మ, కీర్తన ఇంట్లో నిద్రించారు. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటలకు బాలమ్మ నిద్రలేచి చూడగా కీర్తన ఇంట్లో కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. అందువల్ల పోలీసులను ఆశ్రయించారు. కీర్తన ఆచూకీ తెలిసిన లేదా ఆమెను ఎక్కడైనా గుర్తించిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు. యువతి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని గీసుకొండ పోలీస్ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఉరివేసుకొని ఆత్మహత్య...

### - కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం చేసిన అప్పులే కారణం...

మహాముత్తారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:



కుటుంబ ఖర్చులు, పిల్లల ఉన్నత చదువుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక తీవ్ర మనోవేదనకు గురైన ఓ రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహాముత్తారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... మహాముత్తారం గ్రామానికి చెందిన రైతు వూకంటి మనోహర్ రెడ్డి (45) గత కొద్దిరోజులుగా కుటుంబ అవసరాలు మరియు కొడుకుల చదువుల నిమిత్తం చేసిన అప్పుల భారాన్ని తలచుకొని తీవ్రంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 7 గంటలకు ఇంట్లో భార్య సంధ్యతో బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. అనంతరం మహాముత్తారం శివారులోని మహబూబ్ పల్లికి వెళ్లే దారిలో ఉన్న నెమలి చెట్టుకు బట్టతాడుతో ఉరివేసుకున్నాడు. గమనించిన ఓ గ్రామస్థుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, మార్గమధ్యలోనే పరిస్థితి విషమించి ఉదయం 09:10 గంటలకు మనోహర్ రెడ్డి మృతి చెందాడన్నారు. మృతుడి భార్య వూకంటి సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.

## గ్రీన్ వుడ్ జైపూర్యా స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

**ప్రభాతవార్త సుబేదారి:** శనివారం రోజు ఉదయం హనుమకొండ నయీమ్ నగర్ లోని గ్రీన్ వుడ్ హై స్కూల్ నందు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం అమ్మవారి విగ్రహాన్ని అలంకరించి అమ్మవారికి బోనం, నైవేద్యాలు సమర్పించారు, బోనాల యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కార్యక్రమానంతరం ప్రసాద వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో నయీమ్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ హర్ష వర్ధన్, శ్రీధర్ రెడ్డి, అఫ్జల్ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం...

**- జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు మట్టి కిషోర్**

**పలిమెల, ఆగస్టు 09,(ప్రభాతవార్త):**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలిమెల మండల కేంద్రంలో శనివారం వేడుకలను మండల అధ్యక్షులు మట్టి కిషోర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఆదివాసీల ఘన చరిత్రకు ప్రతీకగా జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ... నాటి నుంచి నేటి వరకు ప్రకృతిని, అడవులను సంరక్షి ంచడంలో ఆదివాసీల పాత్ర అపారమైనదని కొనియాడారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతాలైన ఆదివాసీ గూడేలలో విద్యా, వైద్యం, మరియు రోడ్డు వసతుల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండాలన్నారు.



ఆదివాసీ మహనీయులు పోరాడి సాధించిన హక్కులను కాపాడుకుంటూ, వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల గిరిజనులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం...

**పలిమెల,ఆగస్టు 09,(ప్రభాతవార్త):**

పలిమెల మండల కేంద్రంలో 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పలిమెల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దందేర రాజేందర్ మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలోనూ, ప్రజాస్వామ్య పరిరక్షణలోనూ యువత పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువతే వెన్నెముక అని, ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను



రాజకీయంగా చైతన్యవంతులను చేయడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో పలిమెల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని, యువతను విశేషంగా పార్టీలోకి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యమనపల్లిలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం...

**- కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య...**

**మహాముత్తారం, ఆగస్టు 9, (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని యమనపల్లి గ్రామంలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడ్ మండల అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల సాధనకు, వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల



రాంచందర్, మండల ఉపాధ్యక్షుడు రాంనేని కృష్ణంరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు బీసుల నగేష్, యమనపల్లి సర్పంచ్ అట్టెం రమేష్, కాటారం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు, మాల మహానాడు నాయకుడు పక్కల రాజబాపు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదవలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ వంశీ, నాయకపోడ్ సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి పెర్కల్ల రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నజీర్ ఖాన్, మాజీ సర్పంచ్ జాడి రాజయ్య, నాయకులు తాటి లచ్చయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి పరామర్శ

**చిట్యాల, ఆగస్టు 9 (ప్రభాతవార్త):**

మండల కేంద్రానికి చెందిన మృతుడు బుర్ర రాజయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. కార్యక్రమానికి చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుమారులు బుర్ర చక్రపాణి (ఆంధ్రప్రభ) విలేకరి , బుర్ర దేవేందర్ (హోంగార్డు) కావడంతో వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతుడు కీర్తిశేషులు బుర్ర రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గజనాల మహేందర్, కార్యవర్గ సభ్యులు



గుర్రం చందు, సామల ధనుంజయ, గుర్రం శంకర్ తదితరులు ఉన్నారు.

## కోణంపేటలో అంగరంగ వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం...

**- కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామస్థులు...**

**మహాముత్తారం, ఆగస్టు 9, (ప్రభాతవార్త):**

మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని కోణంపేట గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆదివాసీ జెండాను ఆవిష్కరించి గిరిజనుల హక్కులు, సంస్కృతి పరిరక్షణపై పిలుపునిచ్చారు. అనంతరం యమనపల్లికి చేరుకున్న గిరిజనులు, అక్కడ ఉన్న అమరవీరుడు కుమ్రం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల పోరాటంలో కుమ్రం భీమ్ అందించిన



స్ఫూర్తిని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చీడం రమేష్, అధ్యక్షులు వెంకటేష్, కుర్సం మల్లేష్, సతీష్, మోదీటి మల్లేష్‌లతో పాటు డైనమిక్ యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




## కాళేశ్వరంలో శ్రావణమాస ప్రత్యేక పూజల ఏర్పాట్లు...

**- లక్ష పత్రి పూజ రద్దు...**

**- ఆగస్టు 21న వరలక్ష్మి వ్రతాలు, సెప్టెంబర్ 9న మహాలింగార్చన....**

**మహాదేవపూర్, ఆగస్టు 9, (ప్రభాతవార్త):**

శ్రావణమాసాన్ని (ఆగస్టు 13 నుండి సెప్టెంబర్ 11 వరకు) పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్‌శర్మ, ఈఓ మహేష్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న ఏర్పాట్లపై ఆలయ ఈఓ కార్యాలయంలో ధర్మకర్తలు, ఎక్స్ అఫీషియో సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదిముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణం చిన్నగా ఉండటం వల్ల భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది శ్రావణమాసంలో నిర్వహించే లక్ష బిల్వార్చన (లక్ష పత్రి పూజ)ను రద్దు చేశారు. అలాగే సరస్వతి ఘాట్ వద్ద కూడా ఎలాంటి పూజలు నిర్వహించకూడదని నిర్ణయించారు. వరలక్ష్మి వ్రతాలు (ఆగస్టు 21): శ్రావణమాసం రెండో శుక్రవారం (ఆగస్టు 21న) సాంప్రదాయబద్ధంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. మహిళా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. మహాలింగార్చన (సెప్టెంబర్ 9): శ్రావణ మాస శివరాత్రి సందర్భంగా సెప్టెంబర్ 9న మహాలింగార్చన పూజలు జరగనున్నాయి. భక్తుల కోసం క్యూలైన్లు, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. సమావేశం అనంతరం ఆలయంలో కొనసాగుతున్న పునర్నిర్మాణ, కూల్చివేత పనులను పాలకమండలి పరిశీలించి, పనులను సురక్షితంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యుడు పనీంద్ర శర్మతో పాటు ధర్మకర్తలు సత్యనారాయణ, శ్యామ్‌సుందర్, పద్మ, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**దుగ్గొండి, ఆగస్టు9, (ప్రభాతవార్త):** మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నల్లకొండ నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.



మృతుని కుటుంబాన్ని కుమారులు నల్లగొండ రమేష్, నల్లగొండ కోటి, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఆదివారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నాయకులు వంశీకృష్ణ, మేరుగు కిరణ్, అఖిల్, భూక్య గణేష్, శాలుమ్, కాట రాహుల్, నల్లగొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 చలో ఢిల్లీని విజయవంతం చేయండి: సిపిఐ పిలుపు

**కమలాపూర్ (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సిపిఐ ఆధ్వర్యంలో పంగిడిపల్లి, వంగపల్లి, శనిగరం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. వంగపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ నల్లధనం తెచ్చి 15 లక్షలు వేస్తామన్న హామీ, 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామన్న మాట, 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏదీ అమలు కాలేదన్నారు. నీట్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, కార్పొరేట్లకు 15 లక్షల కోట్లు రుణమాఫీ ఇచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని విమర్శించారు. దేశాన్ని కాపాడుకోవాలంటే కేంద్రంలో మార్పు రావాలని, అందుకోసం సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేదునూరి జ్యోతి, ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్, నకి ఒద్దెలు, జక్కు రాజు గౌడ్, బిక్షపతి, రాములు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రై మారక ద్రవ్యాలు పోలీస్‌కు చెలెంజ్ అయింది..

## - మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసింగ్‌లోనూ మార్పులు

## - వరంగల్‌లో నా పోలీసు ప్రస్థానం ప్రారంభమైంది

## - తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్

ఉమ్మడి వరంగల్ బ్యూరో. ఆగస్టు 9.(ప్రభాతవార్త):

సైబర్ క్రై మారక ద్రవ్యాలు, పెద్ద సవాలుగా మారిందని తెలంగాణ రాష్ట్ర డి జి పి సివి ఆనంద్ అన్నారు.వరంగల్‌తో తనకున్న అనుబంధాన్ని, తన పోలీసు ప్రస్థానంలోని ముఖ్యమైన ఘట్టాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ గుర్తుచేసుకున్నారు.తన ఐపీఎస్ ప్రస్థానం వరంగల్‌లోనే ప్రారంభమైందని, ఇక్కడ జిల్లా శిక్షణ పొందడంతో పాటు వరంగల్ రూరల్ ఎస్పీగా కూడా పనిచేశానని ఆయన తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరుపై శనివారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్), వరంగల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీజీపీ పాల్గొని పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఈవరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీసింగ్ పనితీరు, నేరాల పరిస్థితి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, మహిళల భద్రత, ఆర్థిక నేరాల ధోరణులు తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీపీకి వివరించగా,తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో , టిస్సార్క్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సిఐడి)కు చెందిన ప్రాంతీయ అధికారులు సైబర్ నేరాల తాజా పరిస్థితులు, నూతన సైబర్ ముప్పులు, దర్యాప్తు విధానాలు, నేరాల నియంత్రణ, గుర్తింపు కోసం అమలు చేస్తున్న సాంకేతిక వ్యవస్థలపై డీజీపీకి వివరించారు.అనంతరం వరంగల్ ప్రాంతం ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం ప్రభావంతో తీవ్రంగా అల్లకల్లోలంగా ఉన్న రోజులను డీజీపీ సీవీ ఆనంద్ గుర్తుచేసుకుంటూ. ఆ సమయంలో పోలీసులు నిరంతరం ప్రాణహాని మధ్య విధులు నిర్వర్తించారని తెలిపారు. ల్యాండ్‌మైన్ పేలుళ్లు, ఆకస్మిక దాడులు, పోలీస్ స్టేషన్లు, పోలీసు అధికారులపై దాడులు వంటి తీవ్ర ముప్పులను ఎదుర్కొంటూ పోలీసులు విధులు నిర్వహించారని అన్నారు. విధులకు ఇంటి నుంచి బయలుదేరిన పోలీసులు తిరిగి సురక్షి తంగా ఇంటికి చేరుకుంటామో లేదో తెలియని పరిస్థితులు అప్పట్లో ఉండేవని, ఆ రోజులు తనకు ఎప్పటికీ మరువలేనివని డీజీపీ పేర్కొన్నారు.తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు చేపట్టిన విస్తృత కూంబింగ్ ఆపరేషన్లను ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో 2010 నాటికి వామపక్ష తీవ్రవాదం గణనీయంగా తగ్గుముఖం పట్టిందని తెలిపారు. తీవ్రవాద కార్యకలాపాలను వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి ప్రభుత్వం ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలతో పాటు పలు పునరావాస చర్యలు అందిస్తోందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ప్రశాంత వాతావరణం, ప్రజల భద్రత, శాంతిభద్రతలు పోలీసు అమరవీరుల దశాబ్దాల త్యాగాల ఫలితమేనని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త పోలీసింగ్ సవాళ్లుగత మూడు దశాబ్దాలతో పోలిస్తే ప్రస్తుతం పోలీసింగ్ స్వరూపం గణనీయంగా మారిందని డీజీపీ తెలిపారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం ప్రధాన భద్రతా సవాలుగా ఉండగా, ప్రస్తుతం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆర్థిక నేరాలు, రహదారి భద్రత వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా మారాయని అన్నారు.ఈ నూతన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక విభాగాలు, సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలు, సీసీ కెమెరాల ఆధారిత నిఘా, సమగ్ర పోలీసింగ్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తున్నామని తెలిపారు.పోలీస్ అమరుల కుటుంబాల కోసం "టీజీవీర్" ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రారంభించిన డీజీపీనక్సలిజంపై పోరాటంలో విధి నిర్వహణలో



ప్రాణాలు కోల్పోయిన 28 మంది పోలీస్ కుటుంబాలతో డీజీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు "టీజీ" పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు సంబంధించిన ఆర్థిక సహాయం, ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకాలు, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్/టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలకు సంబంధించిన ఫిర్యాదులను ఒకే వేదిక ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.అమరవీరుడి ఉద్యోగ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇప్పటివరకు అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు తదితర సమాచారాన్ని కూడా ఈ పోర్టల్‌లో సమగ్రంగా పొందుపరచనున్నారు.ఈ సందర్భంగా డీజీపీ క్యూఆర్ కోడ్‌తో కూడిన కుటుంబ కార్డులను అమరవీరుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్, టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన సమస్యలను వివరించారు.కుటుంబ సభ్యులు తెలిపిన సమస్యలను డీజీపీ సావధానంగా విని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ, వారి సమస్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షి ంచాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతను డీజీపీ ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం పరిశీలనఅనంతరం నేర సమీక్ష సమావేశానికి వెళ్లే ముందు డీజీపీ శ్రీ సీవీ ఆనంద్ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్న నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ కొనసాగుతున్న పనుల వివరాలను డీజీపీకి వివరించారు.కొత్త పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా భవనం రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు. అంతర్గత పరిపాలనా సామర్థ్యం పెంపొందించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి, మెరుగైన నిఘా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. కార్యాలయ ప్రాంగణంలో ఉపయోగంలో లేని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగించాలని, కొత్త కార్యాలయ భవనానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని డీజీపీ సూచించారు. ప్రజలకు కార్యాలయం సులభంగా కనిపించేలా, సౌకర్యవంతంగా చేరుకునేలా మెరుగైన ప్రాప్యత, స్పష్టమైన దృశ్యమానత ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ జీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ రవి, అడిషనల్ ఎస్పీ లు వినోద్, శ్యాం బాబు పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్డుపై మరో నిండు ప్రాణం బలి

## - లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి..

## - ప్రమాదం జరిగిన చోటే నలుగురి మృత్యువాత

మరిపెడ, ఆగస్టు 9;(ప్రభాతవార్త);



మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట జాతీయ రహదారి-563పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. లారీ వెనుక నుంచి బైకును ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం దుబ్బ తండాకు చెందిన బానోతు వెంకట్రాం (45) వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య కూలీ పనికి వెళ్లగా, వెంకట్రాం పని నిమిత్తం బైకుపై మరిపెడకు వచ్చాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై వెనుక నుంచి వచ్చిన లారీ బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకట్రాం రోడ్డుపై పడిపోగా, లారీ తలపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం అనంతరం లారీని ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో స్థానికుల సమాచారంతో ఎస్సై సతీష్, పోలీసు సిబ్బంది వెంటనే అప్రమత్తమై యల్లంపేట స్టేజీ సమీపంలో లారీని పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## - ఇరుకు రహదారిపై ఆగని మరణాలు

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సెవెన్ హిల్స్ వైన్స్ నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు జాతీయ రహదారి-563పై డివైడర్ నిర్మించడంతో రహదారి ఇరుకుగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడటంతో పాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన ఎనిమిదేళ్లలో ఈ ప్రాంతంలో వెనుక నుంచి వాహనాలు ఢీకొనడంతో 10 మందికి పైగా ద్విచక్ర వాహనదారులు మృత్యువాత పడ్డారని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా వందలాది కార్లు, లారీలు డివైడర్‌ను ఢీకొని దెబ్బతిన్న ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా ఆదివారం ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇంతటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, జాతీయ రహదారి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## - రహదారి విస్తరణకు చర్యలు తీసుకోవాలి

జాతీయ రహదారి ఇరుకుగా ఉండటంతో రాత్రి వేళల్లో, ముఖ్యంగా భారీ వాహనాలు ప్రయాణించే సమయంలో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చోట్ల రహదారి విస్తరణ, డివైడర్ మార్పులు, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రాణం బలికాకముందే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# సింగారంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు 9:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగారం గ్రామంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు, గ్రామ పెద్దలు,యువత,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ఆదివాసీల ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి,సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలను పరిరక్షి ంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు,వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఆదివాసీ సమాజం ఐక్యత,హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

గార్ల ఆగస్టు 9 ప్రభాతవార్త:

మండలంలో ఆదివాసిల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసిల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం వద్ద 9వ వార్డు మెంబర్ కిన్నెర సాయి పతాకావిష్కరణ చేయగా, ఎట్టి రాములు నెహ్రూ సెంటర్ లో ఆదివాసి గద్దెపై ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వట్టం లింగరాజు, ఇంచార్జ్ హెచ్‌ఎం మోకాళ్ళ రామచంద్రు, ఏటీఎఫ్ గార్ల మండల అధ్యక్షులు జబ్బా వీరస్వామి, ప్రధాన కార్యదర్శి కబ్బాకుల వెంకన్న, నాయక్ పోడు సంఘ బాధ్యులు కిన్నెర శ్రీనివాస్, గార్ల పట్టణ ఆదివాసి అధ్యక్షులు (దొర) ఎట్టిరాము దొర, గార్ల మండల ఆదివాసీ ప్రధాన కార్యదర్శి తాటి రవి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం గురించి మాట్లాడారు. భావితరాలు ఆదివాసీ చట్టాలను కాపాడుకోవాల్సిన ఆధునాతన విజ్ఞానమును సంపాదించుకొని అభివృద్ధి చెందాల్సిన బాధ్యత, విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాల్సిన ఆవశ్యకత యువతపై ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక మన చట్టాలు రాను రాను కనుమరుగవుతున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందని తెలిపారు. ప్రపంచానికే మూలవాసులు ఆదివాసులే, ప్రకృతి



ఆరాధకులం, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆహారం, ఆహార్యం మొత్తం ప్రకృతి ప్రసాదించిన వనరులపై ఆధారపడి జీవనవిధానం కొనసాగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు, సంఘం నాయకులు, తదితరులున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 9:**



ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో మండల కేంద్రం లోని వై జంక్షన్ వద్ద కు చేరుకొని కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు .అనంతరం డోలు వాయిద్యా లతో గిరిజన వేష ధారణతో, నృత్యాలతో ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఐటీడీఏ వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఐటీడీఏలోని కొమరం భీం విగ్రహానికి తుడుం దెబ్బ జాతీయ




ఉపాధ్యక్షులు పో డెం బాబు, ఏపీవో ప్రతాప్ ,డిడి జనార్ధన్ ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రే గ కళ్యాణి, ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు చందర్, ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమొట రఘు, ఆదివాసి సంఘాల నాయకులు ,వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి జాతీయ జెండాను తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పోడెం బాబు ఎగరవేశారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ, ఆదివాసి జాతి ఐక్యత కోసం, హక్కుల సాధన కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాయకపోడు సంఘం నాయకులు వివిధ సంఘాల ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

### నేడు కర్రేగుట్టలకి స్టేట్ పోలీస్ బాస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో**

**ప్రభాతవార్త ఆగస్టు 9:**



రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ నేడు ములుగు జిల్లాలో పర్యటించ నున్నారు. పర్యటనలో భాగంగా కర్రేగుట్టలు, మామునూరు, చల్వాయి ప్రాంతాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం రాత్రి జిల్లా పోలీస్ అతిథి గృహంలో బస చేసిన డీజీపి ఉదయం 6:00 గంటలకు ములుగు నుంచి కర్రేగుట్టలకు బయలుదేరుతారు. ఉదయం 7:30 గంటలకు: మామునూరు గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో పరిచయ కార్య క్రమంలో పాల్గొంటారు. చల్వాయిలోని 5వ బెటాలియన్‌ను సందర్శించి, అక్కడే భోజనం చేస్తారు. అనంతరం ములుగు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల లొంగిపోయిన మావోయిస్టులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో డీజీపీ సమావేశం నిర్వహించ నున్నారు. దీంతో డీజీపీ ములుగు జిల్లా పర్యటన ముగియనుంది.

# మంగపేటలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం.

## ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ

## హాజరైన బాడిశా రమేష్.





**మంగపేట ఆగష్టు9, ప్రభారువార్త.** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు మంగపేట లో ఘనంగా నిర్వహించారు. భారీ ర్యాలీ నిర్వాహంచారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడిశ నాగ రమేష్ పాల్గొన్నారు. మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివాసి బిడ్డలు ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బాడిశనాగ రమేష్ అనంతరం మొదట బిఆర్ అంబేద్కర్ కి పూలమాలవేశారు. అనంతరం ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి పూలు జల్లి నివాళులు తెలియ జేశారు. ఈ సందర్భంలో నాగ రమేష్ మాట్లాడుతూ జల్.. జంగిల్.. జమిల్ ..కోసం పోరాటం చేసిన ఆదివాసి మహనీయుల పోరాట ప్రతిమను, త్యాగాలను స్మరించు కుంటూ ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు, హక్కులు కాపాడు కుంటూ వచ్చిన పోరాట యోధులను గుర్తు చేసుకుంధం అని మాట్లాడుతూ వేడుకకు వచ్చిన వారందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో నిమ్మగూడెం మాజీ గ్రామ అధ్యక్షులు కొమరం పుల్లారావు, అక్కినేపల్లి గ్రామ మాజీ అధ్యక్షులు రూప భద్రయ్య, బాడిస నవీన్, మండల సంతోష్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఉన్నా చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి

## ఘనంగా ఆదివాసి దినోత్సవం.



**ప్రభాతవార్త వాజేడు** ఆదివాసి దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాజేడు మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కొమరభీం విగ్రహం వద్ద ఆదివాసి నాయకులు ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహం నుండి రామాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి రఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని పెసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని బీవీ వీవీ 3 పునరుద్ధరణ చేయాలని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. తర్వాత కొమరం భీమ్ విగ్రహం వద్ద ఎట్టి విద్యాసాగర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలుపరచకపోతే ఈ ఉద్యమాన్ని గూడెం గూడెం తిరిగి ఆదివాసీలను అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఈ సభాముఖంగా ప్రభుత్వాన్ని ,అధి కారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పాయం. జానకిరామణ ,మోడెం .నాగరాజు, తొర్రం సంతోష్, ఎట్టి చంద్రశేఖర్, పద్దం సుధాకర్, చేర్ప లక్ష్మణ్ బోదెబోయిన. సురేష్ ,కంబాలపల్లి. హరినాథ్ ,జెజ్జరి. సత్య నారాయణ నల్లబోయిన సర్వేశ్ ఇండ్ల సమ్మయ్య, చింత మోహన్, యాలం సుబ్బయ్య, ఆదివాసి నాయకులు కులపెద్దలు ఆదివాసి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు




**ఆగస్టు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ ముందు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, ఆదివాసి వీరులైన బీర్సా ముండా,కొమరం భీమ్ ల చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసీల రక్షణ కోసం కల్పించిన హక్కులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఆదివాసీల అభివృద్ధిని ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రోడ్డు, బస్సు రవాణా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారి వర్గాల ఆర్థిక ప్రయోజనాల కోసం ఆదివాసీలను అడవుల్లో నుండి వెళ్ళగొట్టే దుర్మార్గ పూరిత చర్యలకు పూనుకుంటున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. భారత రాజ్యాంగం లోని 5, 6 షెడ్యూల్, ఫెసా, 1/70, 2005 అటవీ హక్కుల చట్టాలను పగడ్బందీగా అమలు చేయడా నిర్వీర్యం చేసే కుట్రపూరిత విధానాలు ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు. జల్ జంగిల్ జమీన్ కొరకై ఆదివాసి సమాజం కొనసాగించే పోరాటాలకు విద్యార్థుల పక్షాన పి.డి.ఎస్.యు. సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. ఆదివాసీలంతా తమ హక్కుల రక్షణ కోసం బిర్సా ముండా, కొమరం భీమ్, అల్లూరి, బాటన్న, లింగన్న లాంటి వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, బి. నరేందర్, ఎస్.రాకేష్, దీక్షిత, రాష్ట్ర సహాయ కార్యదర్శులు డి. సురేష్, బుర్రా వీరభద్రం, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ పి.అనూష, రాష్ట్ర నాయకులు సీతారాం, సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ నాగరాజు, మారుతి, దండు వినయ్, వెంకటేష్, మహేష్, కిరణ్, శ్రావణ్, శశికిరణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపురి కాలనీలో ఘనంగా శ్రీ శివశక్తి మహంకాళి బోనాల జాతర

## అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే నాయిని

**కాజిపేట్ మండలం ఆగస్టు 09 (ప్రభాతవార్త)**



కాజీపేట విష్ణుపురి కాలనీలో ప్రతియేటా అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ శివశక్తి మహంకాళి బోనాల జాతరలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, నాయిని. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు. బోనాల జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విష్ణుపురి కాలనీలో సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ జాతర భక్తి శ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యే, కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్రం

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు**

**పరకాల ఆగస్ట్ 9 (ప్రభాత వార్త )**



ప్రజా వ్యతిరేక విధానాలపై కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తోందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6న కాజీపేటలో ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత యాత్ర ఆదివారం 4వరోజు పరకాలకు చేరుకొని స్థానిక బస్ డిపో నుండి ప్రచార జాత పాదయాత్ర పరకాల పుర వీధుల మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర సహాయ తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఐ సీనియర్ నాయకులు తాటికొమ్ముల వెంకట్రాములు తో కలిసి అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మండ సదాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర సహాయ తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం గొంతునొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తూ ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమం మరిచి ప్రజాస్వామ్య గొంతును, ప్రజల గొంతుకను అణిచివేస్తూ కేంద్రం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతున్నదన్నారు. ప్రజలపై వారికి చిత్తశుద్ధి ఉంటే వారి సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని చెప్పారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పాదయాత్రలు ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, ఈ జాత ద్వారా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తూ మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 11 వరకు జరిగే సిపిఐ ప్రచార జాత పాదయాత్రలను, సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే బద్లావ్ జరూరిహై ర్యాలీతో ముగుస్తాయని తెలిపారు. సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తాటికొమ్ముల వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి ృ, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, వంగపల్లి సర్పంచ్ నకీర్త రాజు, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, నకిర్త ఓదెలు, జక్క రాజు గౌడ్, కొట్టెపాక రవి, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా, గుంటి రాజేందర్, ధర్మల రాంమూర్తి, మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, నాయకులు లంకదాసరి అశోక్, మదాసి ఉమా, మండల నాయకులు కోగిల శంకర్, శ్రీపతి రాజయ్య, దొడ్డ పోచయ్య, ఒంటెరు సుధాకర్, డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గడ్డం రాజనర్సు, రోంటాల శ్యామ్, తాటికంటి మమత, మాలోత్ మంగ తదితరులు పాల్గొన్నారు.

## గీతన్న చైతన్య యాత్ర విజయవంతం చేయండి

**ఆమదాలపల్లి మల్లేశం గౌడ్**

**పరకాల ఆగస్ట్ 9 (ప్రభాత వార్త**

)కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం, వృత్తి రక్షణ కోసం నిర్వహిస్తున్న గీతన్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం నాయకుడు ఆమదాలపల్లి మల్లేశం గౌడ్ ,పరకాల పట్టణ అధ్యక్షుడు బండి సదానందం గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో రాయపర్తి, పులిగిల్ల,,చర్లపల్లి, నర్లాపూర్, వరికోల్ గీతన్న చైతన్య యాత్ర గోడ పత్రికలనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమదాలపల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, కల్లు గీత వృత్తి రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీతన్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి అనేక విజయాలు సాధించినప్పటికీ, ప్రస్తుతం వారి సమస్యలను ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తోందని విమర్శించారు.50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో 5 ఎకరాల భూమిని కేటాయించి తాటి ఈత చెట్లను పెంచాలన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేయడమే ఈ చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గౌడ సంఘ సభ్యులందరూ ఐక్యంగా పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు మార్క రఘుపతి గౌడ్, పోషాల సమ్మయ్య, కల్లుగీత కార్మిక సంఘం పరకాల మండల ప్రధాన కార్యదర్శి గునిగంటి బుచ్చి రాములు,మండల ఉపాధ్యక్షులు శ్రీధర్ ఆయా గ్రామాల కల్లు గీతా కార్మికులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

ప్రభాతవార్త సుబేదారి:



ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

## కాజీపేట దర్గా ఉర్సు షరీఫ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎమ్మెల్యే,నాయిని



**కాజీపేట్ మండలం ఆగస్టు 09(ప్రభాతవార్త)**

మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా రేపు సాయంత్రం ఉర్సు వేడుకలలో పాల్గొననున్న ఇంచార్జ్ మంత్రి,జిల్లా ప్రతినిధులు కాజీపేట హజ్రత్ సయిద్ షా అఫ్జల్ బియాబాని దర్గా కాజీపేటలో నిర్వహించనున్న ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యు లు,నాయిని. రాజేందర్ రెడ్డి తెలిపారు. . తాగునీటి సరఫరా, విద్యుత్, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య, పోలీసు తదితర శాఖలతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఉత్సవాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారులతో పాటు ఇతర ఉన్నతాధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. కాజీపేట దర్గా అన్ని కులాలు, మతాల ప్రజలను ఏకం చేసే మత సామరస్యానికి ప్రతీక అని నాయిని. రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా ప్రత్యేకతే అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంగా పండుగలు, ఉత్సవాలను, నిర్వహించుకోవడమేనని చెప్పారు. ఉర్సు షరీఫ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తి, శాంతి, సోదరభావంతో ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.దర్గా పీఠాధిపతి, రాష్ట్ర చైర్మన్,కుసూర్ పాషా మాట్లాడుతూ, ఎమ్మెల్యే,నాయిని. రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఏడాది దర్గాలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. దర్గాలో గతంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.40 లక్షలతో నీటి సరఫరా పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రహదారి అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, వైద్య, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉర్సు షరీఫ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కుసూర్ పాషా తెలిపారు. దర్గా తరపున ఆరు రోజుల పాటు సుమారు 30 వేల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. నాలుగు వైపులా లంగర్ ఏర్పాటు చేసి జాయరీన్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని,నిర్వహించనున్నట్లు తెలిపారు.కాజీపేట దర్గా హిందూ, ముస్లిం మతాల మధ్య ప్రేమ, సోదరభావానికి కేంద్రంగా నిలుస్తోందని అన్నారు.ఈ సందర్భంగా'అహ్లెబైత్ సందేశం మానవత్వం కోసం'అనే అంశంపై ప్రత్యేక సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని లక్నోతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సూఫీ ప్రముఖులు హాజరు కానున్నారని, హిందూ ఆలయాల పూజారులు, బ్రాహ్మణులు, ఉలమాలు, మషాయిఖ్‌లు పాల్గొని మత సామరస్యం, మానవత్వం,ప్రేమ,శాంతి సందేశాన్ని అందించనున్నారని చెప్పారు.భారతదేశ అభివృద్ధికి అన్ని మతాల ప్రజలు ఐకమత్యంగా, ప్రేమతో కలిసి ఉండాల్సిన అవసరం ఉందని కుసూర్ పాషా పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి ప్రేమ, శాంతి, సోదరభావం సందేశం వెలువడాలని ఆకాంక్షించారు.ఉర్సు ఉత్సవాల నేపథ్యంలో రేపు సాయంత్రం దర్గా లో ప్రత్యేక పూజలు చేయనున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి, పొంగులేటి, శ్రీనివాసరెడ్డి, మైనారిటీ శాఖ మంత్రి,అజారుద్దీన్,జిల్లా మంత్రులు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,చైర్మన్ లు వస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ అబూబకర్, డివిజన్ అధ్యక్షులు,సింగరపు.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో జాతీయ పతాకానికి అవమానం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఎగురవేసి.. నేటికీ దించడమే మరిచారు!**

**ఆత్మకూర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త)**

:హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో జాతీయ పతాకానికి అవమానం జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న ఎంపీడీవో కార్యాలయం పక్కన బీఆర్ఎస్ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అయితే వేడుకల అనంతరం జెండాను సగౌరవంగా దించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అలాగే వదిలేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.వేడుకల సమయంలో హడావుడిగా జెండా ఎగురవేసి ఫొటోలకు పోజులిచ్చిన నాయకులు.. అనంతరం జాతీయ పతాకాన్ని దించడాన్ని మాత్రం పూర్తిగా విస్మరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజుల తరబడి జెండా అలాగే ఉండటంతో వాతావరణ పరిస్థితులకు గురై పతాకం దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు.కళ్లముందే కనిపిస్తున్నా.. పట్టించుకోరా?మండల అభివృద్ధి కార్యాలయం పక్కనే జాతీయ పతాకం ఉండటం గమనార్హం. ప్రతిరోజూ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అటుగా రాకపోకలు సాగిస్తున్నా జెండాను దించాల్సిన విషయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అయినప్పటికీ.. అధికారుల కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొనడం వారి పర్యవేక్షణ లోపాన్ని స్పష్టం చేస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.దేశ గౌరవానికి, సార్వభౌమత్వానికి ప్రతీక అయిన మువ్వన్నెల జెండాను ఇలా నిరక్ష ్యంగా వదిలేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం

**పరకాల ఆగస్ట్ 9 (ప్రభాత వార్త )**

యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని డీసీసీ భవన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేశర్ దిలీప్ రాజ్ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బొచ్చు కోమల జెమిని పాల్గొన్నారు.అనంతరం బొచ్చు కోమల జెమిని మాట్లాడుతూ దేశానికి యువతే భావిభారత నిర్మాతలని, యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సువర్ణ భారతదేశ నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి దిశానిర్దేశం చేసేలా యువత ముందుకు సాగాలని, దేశానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ హబ్‌గా వరంగల్ నగరం

### రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టివైద్య రంగ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా ఎమ్మెల్యే నాయిని




**ఆగస్టు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే విద్య, వైద్యం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాల్లో వరంగల్‌కు ఉన్న ప్రాధాన్యతను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.హనుమకొండలోని వజ్ర గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వైద్యులు, వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రతినిధులు వరంగల్ వేదికగా సమావేశం కావడం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశానికి వరంగల్ నగరం వేదిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఇలాంటి సమావేశాలు వరంగల్‌లో నిర్వహించడం ద్వారా నగరానికి ఉన్న వైద్య రంగ సామర్థ్యం మరింతగా వెలుగులోకి వస్తుందని తెలిపారు.వరంగల్ నగరం ఇప్పటికే ఉత్తర తెలంగాణకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు వైద్యం కోసం వరంగల్‌కు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య రంగాల్లో మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వస్తే వరంగల్‌ను మరింత పెద్ద వైద్య కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వరంగల్ వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. వరంగల్ నగరంలో వైద్య మౌలిక వసతుల విస్తరణ, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, నిపుణులైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వరంగల్‌ను హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యేగా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, కొత్త చికిత్సా విధానాలు, పరిశోధనలు, వైద్య సేవల విస్తరణపై వైద్యులు పరస్పరం చర్చించుకోవడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ నగరాన్ని కేవలం విద్యా, చారిత్రక నగరంగానే కాకుండా ఆధునిక వైద్య సేవలకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్ యమని ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, వైద్యులు, అధికారులు, ప్రైవేట్ వైద్య సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశాన్ని వరంగల్‌లో విజయవంతంగా నిర్వహించడం ద్వారా నగరానికి వైద్య రంగంలో ఉన్న అవకాశాలు మరోసారి స్పష్టమయ్యాయని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి వైద్య సదస్సు లు వరంగల్‌లో నిర్వహించేలా అవసరమైన సహకారం అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవ వేడుకలు.

### యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ జండా ఆవిష్కరించిన దిలీప్ రాజ్

**ఆగస్టు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హన్మకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఘనంగా జెండా ఆవిష్కర్నిచారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిలీప్ రాజ్ మాట్లాడుతూ ఆగస్టు 9, 1960 లో ఏర్పడిన యువజన కాంగ్రెస్ ఇందిర గాంధీ ఆదేశాల మేరకు పార్టీ ప్రజలులోకి బూత్ స్థాయిలో తీసుకెళ్లడానికి క్షేత్ర స్థాయిలోకి వెళ్ళడానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎంతో మంది నాయకులను అందించిన ఘనత యూత్ కాంగ్రెస్ ది, ఆదర్శాలను అచంచలమైన దృఢ సంకల్పంతో యూత్ కాంగ్రెస్ ను పటిష్టం చేయడానికి, మరియు రాహుల్ గాంధీ ని పీఎం1 చేయడానికి అహర్నిశలు యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యా వ్యవస్థపై యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ఖిలో మాతంగి ప్రవీణ్

**ఆగస్టు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:హనుమకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మాతంగి ప్రవీణ్ బ్లాక్ బెల్ట్ మూడవ డాన్ ఈఖిగిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ చూపించారు. తైక్వాండో క్రీడా రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలిచిపోయేలాఖిగిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ఖి సాధించేందుకు నిర్వహించినట్లు 30 సార్లు గిన్నిస్ రికార్డు సాధించిన గ్రాండ్ మాస్టర్ ఎం.జయంత్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎం.జే.ఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, సుమన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.9 న ఉదయం 7 నుండి 10 గంటల వరకు హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ భారీ ఖిలార్జెస్ట్ తైక్వాండో లెసన్‌ఖి రికార్డు ప్రయత్నం జరిగిందని తెలిపారు. తైక్వాండో క్రీడలోని క్రమశిక్షణ, ఐక్యత, మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో సుమారు 500 మందికి పైగా క్రీడాకారులు ఒకే వేదికపైకి వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారని చెప్పారు.

## అర్హులకు కొత్త పింఛన్లుమాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

**పరకాల ఆగస్ట్ 9 (ప్రభాత వార్త**

)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని పురపాలక సంఘం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే చర్యలు చేపట్టిందని అన్నారు. హామీల అమలుకు కొంత సమయం పట్టినప్పటికీ, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుల రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.12 వేల సాయం, ఉద్యోగాల నోటిఫికేషన్లు, అర్హులైన వారికి కొత్తరేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. అర్హులైన వారు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రెండో విడతలో వృద్ధాప్య పింఛన్లు, బీడీ కార్మికుల పింఛన్లపై ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు చేపడుతుందని తెలిపారు.

## కేసీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం



**పరకాల ఆగస్ట్ 9 (ప్రభాత వార్త**

)తెలంగాణ మాజీ ముఖ్యమం( తి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నల్లబెల్లి పర్యటనకు వెళ్తున్న సందర్భంగా పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మకూర్ మండలం గూడెప్పాడు వద్ద ఘన స్వాగతం పలికాయి. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కేసీఆర్‌కు స్వాగతం తెలిపారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు కేసీఆర్ ఎర్రవెల్లి నివాసం నుంచి నల్లబెల్లికి రోడ్డు మార్గంలో బయలుదేరారు. ఆయనకు పరకాల నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 72వ బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ ఛాంపియన్ షిప్ గా వరంగల్.

**ప్రభాత వార్తా సుబేదారి :**

72వ ఇంటర్ డిస్టిక్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వనపర్తి పాలిటెక్నిక్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడోత్సవాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి రెండవసారి రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచింది. ఆదివారం రోజు ఉదయం ఫైనల్లో హైదరాబాద్ తో వరంగల్ జట్టు తలపడి ఆధిపత్యాన్ని చాటుకుని విజయకేతాన్ని ఎగరవేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఏఐసీసీ సెక్రెటరీ చిన్నారెడ్డి, బిబిఎఫ్ఐ చీఫ్ అడ్వైజర్ శ్రీనివాస్ రావు, ప్రెసిడెంట్ బంగారు స్వామి, స్టేట్ సెక్రటరీ వివి రమణ తోపాటు రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ బాధ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రతినిధులు, కోచ్, మేనేజర్లు పాల్గొన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు జిల్లా జట్టుకు అభినందనలు తెలియజేశారు.

## టిపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ నవీన్ పెట్టం ఎంపిక

**ఎల్కతుర్తి ఆగస్టు 9 ( ప్రభాతవార్త )**



టిపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా నవీన్ పెట్టం నియమితులైన సందర్భంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబాల జగన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరియు రాష్ట్ర నాయకత్వం నవీన్ పెట్టం పై ఉంచిన నమ్మకానికి గుర్తింపుగానే ఈ కీలక బాధ్యతలను అప్పగించిందన్నారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడంలో ఆయన విశేష కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నవీన్ పెట్టం గారు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో కూడా పార్టీ తరఫున మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేయాలని కోరారు.

## గ్రీన్ వుడ్ జైపూర్యా స్కూల్లో ఘనంగా బోనాల పండుగ.

**ప్రభాతవార్త సుబేదారి:**

శనివారం రోజు ఉదయం హనుమకొండ నయీమ్ నగర్ లోని గ్రీన్ వుడ్ హై స్కూల్ నందు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం అమ్మవారి విగ్రహాన్ని అలంకరించి అమ్మవారికి బోనం,నైవేద్యాలు సమర్పించారు,బోనాల యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కార్యక్రమానంతరం ప్రసాద వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో నయీమ్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ హర్ష వర్ధన్, శ్రీధర్ రెడ్డి, అఫ్జల్ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## ముత్యాలమ్మ గుడి వద్ద అభివృద్ధి పనులు

**ప్రభాతవార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామ లోని ముత్యాలమ్మ గుడి దేవాలయానికి గ్రామపంచాయతీ నిధులతో సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ అభివృద్ధి పనులను చేపట్టారు.. ఆదివారం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో పనులను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ మాట్లాడుతూ బోనాల పండుగ సమీపిస్తున్నందున గ్రామ పంచాయతీ నిధులు సుమారు ఏడు లక్షల రూపాయలు వెచ్చించి గుడి వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గాడి పెల్లి శేషయ్య, మల్లయ్య , అజయ్ కుమార్ , భార్గవ్ , సంపత్ ,రాజబాబు ,పవన్ కళ్యాణ్, రామచందర్, సంతోష్ రాపోలు



రవీందర్ ,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# వృద్ధ్యాప్య కార్మికులకు నిలువ నీడను కల్పించండి

- అజంజాహి మిల్స్ వి.ఆర్.ఎస్ ఉద్యోగుల న్యాయ పోరాటం
- న్యాయవ్యవస్థ పై అపారమైన విశ్వాసం ఉంది
- ఆ నమ్మకంతోనే వయసు మీద పడ్డా పోరాడుతున్నాం
- అజంజాహి మిల్స్ విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గం



వరంగల్ అగష్టు 9 ప్రభాతవార్త:

న్యాయ వ్యవస్థపై తమకు అపారమైన విశ్వాసం ఉందని, ఆ నమ్మకంతోనే కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్నామని అజంజాహి మిల్స్ వి.ఆర్.ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని చింతల్ బ్రిడ్జి వద్ద వి ఆర్ఎస్ అసోసియేషన్ కార్మికుల ఆధ్వర్యంలో తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మృతి చెందిన తమ తోటి కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుడికాల కుమారస్వామి, జన్ను రమేష్ లు మాట్లాడుతూ అజంజాహి మిల్స్ 1992 2002 వి ఆర్ ఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కోసం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అజంజాహి మిల్లు 2002లో మూత పడిందని, ఆ సమయంలో మిల్లు యాజమాన్యం అందులో పని చేసిన కార్మికులకు వాలంటరీ రిటైర్మెంట్ స్కీం ప్రకటించిందని తెలిపారు. దింతో 452 ఉంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని వీరిలో 134 మందికి మిల్లు యాజమాన్యం ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇచ్చింది. మిగిలిన 318 మంది ఉద్యోగులు తమకు కూడా 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నేషనల్ టెక్స్టైల్ కార్పొరేషన్ ను డిమాండ్ చేయగా వారి వినతిని ఎన్టిసి తిరస్కరించిందని అన్నారు. దీంతో ఆ కార్మికులు హైకోర్టులో కేసు వేయగా న్యాయవాది వాదనతో ఏకీభవించిన హైకోర్టు 2016 మార్చి 18 న కార్మికులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ఎన్ టి సి అప్పిలుకు వెళ్లడంతో కార్మికుల పక్షాన న్యాయవాది సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశారు. మాడిఫైడ్ వాలంటరీ రిటైర్మెంట్ ఉద్యోగుల సంఘం, కార్మికుల తరఫున న్యాయవాది వాదనలతో ఏకీభవించిన సుప్రీం కోర్టు 318 మంది రిటైర్డ్ ఉద్యోగులు కూడా 200 గజాల స్థలాలు ఇవ్వాలంటూ కుడా, ఎన్ టి సి అధికారులకు 2021 అక్టోబర్ 26న ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మిల్లు యాజమాన్యం స్వార్థపూరిత తప్పుడు నిర్ణయాల కారణంగా 1992 నుంచి 2002 వరకు వీఆర్ఎస్ తీసుకున్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. నేటికీ 150 మంది వీఆర్ఎస్ కార్మికులు దీనస్థితిలో దుర్భర జీవితాలను గడుపుతున్నారని అన్నారు. ఇప్పటికే కొందరు కాలం చేసారని ఇప్పటికైనా నిలువ నీడను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి పాండవుల సమ్మయ్య, ఈసీ నెంబర్లు తౌటం రమేష్, సంజీవ్, సుమారు 50 మంది వీఆర్ఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గీసుగొండ ఆగస్టు 9 ప్రభాతవార్త:

తమ తోటి చదువుకున్న స్నేహితుడు అనారోగ్య కారణాల తో ఇటీవలే మరణించడంతో బాల్య స్నేహితులు ఏకమై ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గొర్రెకుంట గ్రామ నివాసి మంచాల సురేష్ తోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200102 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన స్నేహితులందరూ కలిసి 30,000 రూపాయల ఆర్థిక సహకారం అందించి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలబడ్డారు. అనంతరం మంచాల సురేష్ తో బాల్యం నుంచి గడిపిన జ్ఞాపకాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అతని కుటుంబాన్ని పరామర్శించి



మనోధైర్యం గా ఉండాలని కోరారు. కార్యక్రమంలో 200102 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఈగ మల్లేశం

**వర్ధన్నపేట/ఆగస్టు 9 ప్రభాతవార్త:** గుండెపోటుతో మృతి చెందిన సట్ల యాదగిరి గౌడ్ కుటుంబాన్ని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సట్ల యాదగిరి గౌడ్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఈగ మల్లేశం, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అడుప రాజు, ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూర్యనారాయణ, సట్ల సదానందం, చిర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పైడిపల్లి లో బండరాళ్ల తొలగింపు

వరంగల్ సిటీ ఆగస్టు 9 ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలో వాహనదారులకు తలనొప్పిగా మారిన బండ రాళ్ళను తొలగించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పైనే ఉన్న బండరాళ్లు వాహనదారులకు ఇబ్బంది కారంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జన్ను అరుణాకర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి స్ వ ం స్ య స్ ం పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జన్ను అ ం ణా ర్ ం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు అడ్డంగా ఉన్న బండరాళ్ళను భారీ యంత్రాల సహాయంతో తొలగించి, గుంతలు పూడ్చి వేశారు. రవాణాకు ఇబ్బంది లేకుండా వాహనాలు వెళ్లేలా చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సుధాకర్, జన్ను సురేందర్, జన్ను ఎల్లయ్య, బోయిని ఐలయ్య, శ్రీపతి మోహన్, లింగం శ్రీనివాస్, ఇటుకాల సాంబయ్య, రిటైర్డ్ టీచర్ కునుమల్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## కొత్త చేయూత పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి

వర్ధన్నపేట/ఆగస్టు 9 ప్రభాతవార్త:



కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన వర్ధన్నపేట పట్టణ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కోరారు. వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, పైలేరియా, డయాలసిస్ పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులు మున్సిపల్ కార్యాలయంలో లేదా సంబంధిత వార్డు అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖిలా వరంగల్ ఆగస్టు 9 ప్రభాతవార్త :



37 సంవత్సరాల తర్వాత ఒకే చోట విద్యార్థులు కలుసుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో 1988 89వ సంవత్సరంలో పదో తరగతి చదివినటువంటి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ఏకే ఫంక్షన్ హాల్ వద్ద ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. 37 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు కలుసుకోవడంతో ఒక పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబుద్ధులు చెప్పినటువంటి తెలుగు ఉపాధ్యాయురాలు విశాలాక్ష్మి ఉపాధ్యాయురాలును ఘనంగా సన్మానించారు. అనంతరం సామూహిక భోజనం చేసి మరుపురాని జ్ఞాపకంగా మిగుల్చుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంచనగిరి కరుణశ్రీ, షేర్ల మమత, పిల్లి రజిని, గజ్జె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## లక్కపురుగులతో నరకం

- అన్నంలో పడుతూ, పడకలపై ప్రాకుతూ విద్యార్థుల గ్రామస్థులు విలవిల

**ప్రభాతవార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో లక్కపురుగుల ఉధృతి తీవ్రరూపం దాల్చింది. స్థానిక మార్కెట్ యార్డ్ బియ్యం గోదాము, కల్లెడ పీఏసీఎస్ మొక్కజొన్న గోదాముల నుండి వస్తున్న లక్షలాది పురుగులు ఇళ్లలోకి, హాస్టళ్లలోకి చేరుతుండటంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరకు తినే అన్నంలో ఈ పురుగులు వాలుతుండటం, పడుకుంటే ఒంటిపై ప్రాకుతుండటంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా పర్వతగిరిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ పురుగుల దాటికి తట్టుకోలేకపోతున్నారు. హాస్టల్ గదుల్లో నిద్రపోవడానికి కూడా వీల్లేకుండా పురుగులు ప్రాకుతుండటంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పురుగుల గందరగోళం వల్ల కనీసం చదువుకోలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యం పాడవుతున్నా అధికారులు, రాజకీయ నేతలు పత్రికల ముఖం గా ఎన్నో సార్లు వార్తలు వచ్చిన కూడా ఎవరు పట్టించుకోకపోవడంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానిక నాయకులు పిట్టల రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాములను వెంటనే ఇక్కడి నుండి తరలించాలని, లేదా తక్షణమే పురుగుల నివారణ మందులు పిచికారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని పిట్టల రాజు హెచ్చరించారు.

# డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జనగామ, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలను ఈనెల29, 30తేదీల్లో జనగామలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాలశ్రీకాంత్ తెలిపారు. సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.జనగామలో




జరిగిన ఆహ్వానసంఘం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రైవర్లను కార్మికులుగా గుర్తించి ఆరోగ్య, ప్రమాదబీమా, పెన్షన్‌వంటి సామాజికభద్రతా పథకాలు అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పెరిగిన ఇంధన, నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను వెంటనే సవరించాలని కోరారు. డ్రైవర్లకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మొబైల్‌యాప్ ఏర్పాటు చేయాలని సూచించారు.2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆటోచార్జీల పెంపు, సంక్షేమబోర్డు ఏర్పాటు, ఏడాదికి రూ.12వేల నిర్వహణ సాయం, ప్రమాద బీమాపెంపు వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణచర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బూడిద ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, ఉపాధ్యక్షుడు మోటేనరేందర్, జిల్లా కమిటీసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు వేయండి

**కొడకండ్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఎల్‌నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని, ముఖ్యంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి కొడకండ్ల మండలంలోని పలుగ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా కొడకండ్ల మండలంలోని రైతులకు మేలు జరిగేలా,



వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా ప్రత్యామ్నాయ పంటలసాగుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తుట్లు తెలిపారు. మండల పరిధిలోని నర్సింగాపురం, ఏడునూతుల, నీలిబండ తండా, హక్యాతండా, గుమ్మడిబండ తండా, మొండ్రాయి, మైదంచెరువు తండాగ్రామాలు, తండాలలో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంవల్ల నీటిలభ్యత తగ్గినా లేదా వర్షపాతం హెచ్చుతగ్గులు ఉన్నా నష్టపోకుండా ఉండేందుకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, వాణిజ్య/సాంప్రదాయ పంటలస్థానంలో పెసర, మినుము, నువ్వులు, ఆముదాలు, కుసుమలు తదితర పంటలను సాగుచేయాలని వ్యవసాయ సూచించారు. ఈప్రత్యేక గ్రామసభల కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సరితకుమారి, ప్రియాంకలతో పాటు ఉద్యానవనశాఖ అధికారి రవికాంత్, ఆయాగ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు

**రఘునాథపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

తెలంగాణ మాజీముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నల్లబెల్లి పర్యటనకు వస్తున్న సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాలమేరకు మండల బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామిగౌడ్, జిల్లా యువజన నాయకులు లోకుంట్ల సృజన్‌కుమార్, వెల్ది ఉపసర్పంచ్ ఎడ్లబాలరాజు, నాయకులు బండికుమార్, బోయినియాదగిరి, సమ్మయ్య, పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుంతలమయమైన ప్రధాన రహదారి

## - రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్

**తరిగొప్పుల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

జనగామ-హుస్నాబాద్ వెళ్లే తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రధాన రహదారి బస్టాండ్ సమీపంలో అధ్వానంగా మారింది. ఇటీవల కురుస్తున్న చెదురు ముదురువర్షాలకు రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతల్లో



వర్షపు నీరునిలిచి ఉండటంతో వాహనదారులకు రోడ్డు ఎంతలోతు ఉందో తెలియడం లేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బస్సులు ప్రమాదాలకు గురయ్యేప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రిసమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్థానికులు తాత్కాలికంగా గుంతల్లో కొబ్బరి మట్ట, రాళ్లు, ఇటుకలు పెట్టి సంకేతాలు ఇస్తున్నారు. ఈ ప్రధాన కూడలి గుండా రోజూ వందలాది వాహనాలు, పాఠశాల విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వాహనదారులు, ప్రజలు, రోడ్డును వెంటనే మరమ్మత్తుచేసి గుంతలను పూడ్చి రాకపోకలకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలసాగుపై ప్రత్యేక గ్రామసభలు

**బచ్చన్నపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్‌చర్ల, పడమటికేశవాపూర్, లింగంపల్లి, పోచన్నపేట, దబ్బకుంటపల్లి, బోనకొల్లూరు, కట్కూరు, వివిఎస్ఆర్ నగర్ గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈనెల 15, 25 తేదీల్లో



రెండు విడతలుగా విడుదలకానున్న సాగునీటిని వినియోగించుకుని వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయడంపై రైతులకు అవగాహన కల్పించారు. కూరగాయలు, పండ్లతోటలు, డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీ పథకాలు, ఎల్‌నినో పరిస్థితుల్లో పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులు, ఫార్మ్‌పాండ్, హార్టీగార్డెన్ ఏర్పాటుపై వివరించారు. ఆసక్తిగల రైతులనుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచులు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సాగునీటి విడుదలపై గ్రామసభ

**తరిగొప్పుల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలం పోతారం గ్రామంలో సాగునీటి విడుదలకు సంబంధించి గ్రామసభను సర్పంచ్ సుంకు అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామంలోని చెరువులకు సాగునీరు విడుదలచేసే అంశంపై మండల వ్యవసాయ అధికారి పి.మురళిబాబు మాట్లాడుతూ ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరిసాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయడం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని సూచించారు. నీటివనరులను



కాపాడుకుంటూ అధికదిగుబడి వచ్చే పంటలను ఎంచుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విద్యశ్రీ, ఏఈవో రేష్మా, గ్రామరైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బచ్చన్నపేటలో తిరంగ సన్నాహక సమావేశం

**బచ్చన్నపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని దుర్గామాత ఆలయంలో తిరంగా సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతిఒక్కరూ ఇంటిపై జాతీయజెండాను ఎగురవేయడంతో పాటు వాట్సాప్ డీపీ, స్టేటస్‌లలో జాతీయజెండా చిత్రాలను ఉంచాలని కోరారు. ఆగస్టు 12న బచ్చన్నపేట మండలంలో నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతీఒక్కరూ పాల్గొని దేశ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు బంగారు మహేష్, తిరంగా సన్నాహక సమావేశం కన్వీనర్ పడిగలసాయి, సర్పంచ్ బేజాడి సిద్ధులు, ఇనుగాల యుగంధర్‌రెడ్డి, పెండెం నాగేష్, సందెల్ల రామ్, కక్కర్ల చంద్రం, రాంబాబు, కొయ్యడి భాస్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

**కొడకండ్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

నర్సంపేట మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నల్లబెల్లికి వెళ్తున్న సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్



కొడకండ్ల మండలపార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామోజీ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలమేరకు కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో బయలుదేరి వెళ్ళి జనగామ జిల్లా పెంబర్తివద్ద కేసీఆర్‌కు ఘనస్వాగతం పలికినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటిని పొదుపుచేసే పంటలు సాగుచేయండి

**నర్మెట, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులదృష్ట్యా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, వేయవలసిన పంటలపై అవగాహన కల్పించేందుకు నర్మెట్ట గ్రామంలో ఆదివారం సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ డివిజన్ వ్యవసాయాధికారి వసంత సుగుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈసంవత్సరం వర్షాలు తక్కువగాఉండే అవకాశం ఉన్నందున రైతులు అధికనీటి అవసరం ఉన్న వరిసాగును తగ్గించాలని సూచించారు. బదులుగా మొక్కజొన్న, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలని కోరారు. అలాగే సూక్ష్మ, సేద్య పద్ధతులు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ వంటి నీటిపొదుపు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇరిగేషన్ సమీయుద్దీన్, క్లస్టర్ వ్యవసాయాధికారి జగదీశ్, పంచాయతీ కార్యదర్శి నసీరుద్దీన్, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం మజీద్ కమిటీ అధ్యక్షునిగా అజహర్

ఖానాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త:



మజీద్ కమిటీ అధ్యక్షునిగా మహ్మద్ అజహర్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా అజహర్ మాట్లాడుతూ మజీద్ అభివృద్ధికి తన చాయ శక్తుల కృషి చేస్తానని నాతోటి ముస్లిం సోదరులందరికి కలుపుకొని ముందుకు వెలుతానని అన్నారు. గతంలో కూడా మజీద్ కమిటీ అధ్యక్షునిగా చేసిన అనుభవం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో నా విజయానికి సహకరించిన సయ్యద్ కలీంపాషా, వహీద్, డా.గులాంనబీ, యాకుబ్‌పాషా, ఎజాస్, మజహార్, మోయిద్దీన్, రబ్బాని, సాధిక్‌పాషాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బంజరుపల్లిలో ముమ్మరంగా సీసీ రోడ్డు విస్తరణ పనులు

**- పర్యవేక్షించిన సర్పంచ్ భూక్య రమేష్**

నెక్కొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త:



మండలంలోని బంజరపల్లి గ్రామంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పనులను సర్పంచ్ పర్యవేక్షించారు. సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర సుజాత రాజు, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్లు శ్రీను , సర్వర్ రాజారాం సతీష్ కృష్ణ రాజేందర్, గ్రామ పెద్దలు పార్టీ పుర ప్రముఖులు గ్రామ పెద్దలందరూ పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** పట్టణంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణరెడ్డి, వరంగల్ జిల్లా అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి,స్థానిక మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ పాల్గొని కొమురం భీమ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలతో కూడిన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గట్టి పాపయ్య, సువర్ణపాక జగ్గారావు, ఈసం నరసింహారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ ఎల్లయ్య, దళిత రత్న కల్లపల్లి ప్రణయ్ దీప్, మాదిగ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి అందే రవి, డీపీడీఎస్ ఈసాల లక్ష్మయ్య, వాసం పాపయ్య, దసరాంజయ, పెనుక రామస్వామి, సువర్ణపాక కృష్ణ, ఈక నరసయ్య, తిరుప చంద్రయ్య, సువర్ణపాక సుబ్బారావు, సనప రామచందర్, వ్యాప బ్రహ్మయ్య, కృష్ణమూర్తి, గొంది సమ్మయ్య, వీరస్వామి, ఏనుగు నారాయణ, వరంగల్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు గొంది నాగేశ్వరరావు, వరంగల్ జిల్లా తుడుం దెబ్బ బాధ్యతలు ఆగబోయిన సదానందం, వివిధ గ్రామాల ఆదివాసి ప్రజలు అధికంగా పాల్గొన్నారు.



## జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా జరిగే జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉప అధ్యక్షుడు కామ్రేడ్ కోరబోయిన కుమార స్వామి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని ఇటికాలపల్లి గ్రామంలో జీప్‌జాత ను గ్రామంలో ప్రారంభించారు. ఈ ప్రచార జాతాలో పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అవినీతిని రూపు మాపుతాను అని, నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు మోపుతూ దేశ సంపదను అదానీ అంబానీలకు కారుచౌకగా కట్టబెట్టిందనీ అన్నారు. దేశ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతాంగానికి నష్టం చేకూర్చే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్నారు. వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీసే విధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జరిగే జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జాతా కార్యక్రమంలో సిఐటియు నాయకులు హన్మకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు అన్వర్, పెండ్యాల సారయ్య, గోనె మల్లారెడ్డి భాషిక మొగిలి, బురీ ఆంజనేయులు నర్సింహా రాములు, దేశినీ రాములు కార్దురి రాజు, ఉలేరావు రాజు, కోంద్రు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్ది సంస్మరణ సభ

**- మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు రాక**

**- ఏర్పాట్లను చక్కదిద్దిన ఎమ్మెల్సీ పోచారం మాజీ మంత్రి దయాకర్‌రావు**

నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమనేత పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో అస్వస్థతకు గురై మృతిచెందడంతో ఆదివారం దశదిన కర్మకు బిఆర్‌ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ మొదటి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయగా నేడు సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని పెద్ది సంస్మరణ సభ ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభకు మాజీ ఐటి శాఖ మంత్రి బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌తో పాటు మాజీ ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రానున్నట్లు వారు తెలిపారు. ఈ సంస్మరణ సభకు యాభై వేల మందిని నాయకులు, కార్యకర్తలను తరళించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సభ స్థలిని సైతం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పెద్ది కుటుంబానికి ఎల్లవేళలా బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. జరగబోయే సంస్మరణ సభకు రాజకీయాలకు అతీతంగా పెద్ది అభిమానులు, బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పెద్ది జ్ఞాపకార్థం మొక్క నాటిన మాజీ సర్పంచ్ దంపతులు

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శంకరి లావణ్య సాంబయ్య ఆదివారం మొక్కను నాటారు. ఇదే రోజు వీరి పెళ్లి రోజు అయినప్పటికి పెద్దికి జ్ఞాపికగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ పెద్ది మరణం తీరని లోటన్నారు. అలాగే పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కకు పెద్ది సుదర్శన్‌రెడ్డిగా నామకరణం చేయడం జరిగిందన్నారు.

# నర్సంపేట వార్త

## మెపను గ్రామాల్లో బలోపేతం చేయాలి



దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త

మెపను గ్రామాల్లో బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని మెప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మపేట గ్రామంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మెప ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేష్ దుగ్గొండి మండల కమిటి అధ్యక్షునిగా దండు రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎద్దు కృష్ణంరాజ్, ఉపాధ్యక్షులుగా సంకెల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి జవ్వాజి గురుదేవ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దండు రాజేందర్ మాట్లాడుతూ మెపా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. గ్రామ గ్రామాన మెపను బలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి మెప కుటుంబానికి పరామర్శ


దుగ్గొండి, ఆగస్టు 9, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన భూమ సమ్మక్క అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని ఆదివారం మెప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులిదేవేందర్ పరామర్శించి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మెప రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పొలుదాసరి రాము, మెప నాయకులు దండు శ్రీనివాస్, రాజేందర్, మంద బిక్షపతి, రాజు, దండు సందీప్, నవీన్, దండు అఖిల్, మెక రాజు, దండు రాజేందర్, కోమాండ్ల రఘు, మెక రమేష్, మేక రాజయ్య, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన భూమ సమ్మక్క అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ప్రార్థీవ వేహానికి పూలమాల పిఆర్ ముదిరాజ్ సేవా సమితి వ్యవస్థాపక సభ్యుడు దండు చిరంజీవి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శలో జెటబోయిన రాజు, పిఆర్ ముదిరాజ్ సేవా సమితి గ్రామ శాఖ అధ్యక్షులు సోనబోయిన రాజు, గ్రామ కుల సంఘం పెద్దలు దండు నర్సయ్య, దండు రవి తదితరులు పాల్గొన్నారు.

## రహీం పాషాకు సేవా రత్న అవార్డు

**భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ రహీం పాషా కు ఆంధ్రప్రదేశ్ కు చెందిన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవారత్న అవార్డును ప్రకటించింది. అసోసియేషన్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ లోనీ గుంటూరు జిల్లా పొన్నూరు మండలం నిడుబ్రోలు లో ఆగస్టు 22న నిర్వహించే కార్యక్రమంలో రహీం పాషాకు సన్మానం చేయనున్నట్లు ఆ సంఘం ప్రకటించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కార్లు మార్క్స్ కాలనీలో నివసిస్తున్న సయ్యద్ రహీం పాషా గత కొన్ని సంవత్సరాలుగా మొక్కల పెంపకం తో పాటు ఇతర అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రమాదకరమైన పాములను సుమారు 2800 పట్టి సురక్షి తంగా అడవులను వదిలేసి తన సేవను చాటుకున్నారు. దీనిని గుర్తించిన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

## యువతే దేశ భవిష్యత్తు - యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:**




భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతున్న సంస్థ యూత్ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు సమాన అవకాశాల కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. యువత ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో క్రియాశీల భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి యువ కాంగ్రెస్ కార్యకర్తకు ఎమ్మెల్యే గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త:** మండలంలోని నైన్ పాక గ్రామానికి



చెందిన కాసర్ల కొమలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆమె ప్రథమ వర్ధంతి వేడుకలు ఆదివారం జరిగాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, సర్పంచ్ నక్క భాస్కర్, గ్రామ స్థాయి నాయకులు ఉన్నారు.

## ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:**



ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ సోదర సోదరీమణులకు ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న భూమి, పోడు భూములు, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు వంటి సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలు, హాస్టళ్లు, వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆదివాసుల హక్కులను కేవలం ఆదివాసుల దినోత్సవం రోజున మాత్రమే గుర్తు చేసుకోకుండా, వారి హక్కులను రాజ్యాంగబద్ధంగా పరిరక్షి ంచి అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం, సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం అండగా నిలుస్తుందని రవి పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఆదివాసి సంఘం విభాగం అధ్యక్షుడు సంతోష్ ఆదివాసి మరియు జిల్లా ఉపాధ్యక్షుడు వెనుకాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు సామల చంద్రశేఖర్, భూక్య సమ్మయ్య నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతుల సంక్షేమమే ధ్యేయం...

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార సంఘం ఏర్పాటు**

**మొగుళ్లపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ రైతుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయంగా "జిల్లా ఆయిల్ పామ్ రైతుల సహకార సంఘం" అధికారికంగా ఏర్పాటయింది. ఆదివారం రంగపురం గ్రామంలోని పోల్నేని రాజేశ్వర్ రావు ఆయిల్ పామ్ తోటలో జరిగిన చారిత్రాత్మక జిల్లా స్థాయి సమావేశానికి 300 మందికి పైగా రైతులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ వేదికగా రైతుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం మరియు కంపెనీల నుంచి రావాల్సిన ప్రయోజనాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులందరి ఏకగ్రీవ ఆమోదంతో నూతన సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు పోల్నేని రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు, నల్ల సుదర్శన్ రెడ్డి, పిన్నింటి రాజి రెడ్డి, ఎర్రబెల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎంబాడి అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శులు మామిడి రణనాకర్, విద్దల తిరుపతి, కోశాధికారి గోలి కృష్ణారెడ్డిజిల్లాలోని ఆయిల్ పామ్ సాగుదారులందరిని ఒకే తాటిపైకి తెచ్చి, ఆధునిక సాగు పద్ధతుల్లో మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**

మండల కేంద్రానికి చెందిన రావినూతల దినేష్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు . మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేష్ వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి 9వ వార్డు సభ్యుడు మైదం శ్రావ్య ,శ్రీకాంత్ , పెరుమాండ్ల రాజు, రాయిని



శ్రీనివాస్, వల్లాల ప్రవీణ్, కెంసారపు ప్రభాకర్, గుండామని కుమార్ తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్**

**చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త:**



ఎల్ నినో ప్రభావంతో మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో మండలంలో ఆశించిన మేరకు వర్షాలు కురవలేదని తెలిపారు. ప్రకృతిపై ఆశతో మండలంలోని రైతులు పత్తి, మొక్కజొన్న, కంది పంటలను సాగు చేసినట్లు చెప్పారు. చలి వాగు, మోరంచ, మానేరు వాగు సమీపంలో ఉన్న అతి తక్కువ ఎకరాల్లో రైతులు వరి పంటలను వేసినట్లు చెప్పారు. అయితే రైతులు సాగుచేసిన పంటలకు అనుగుణంగా వర్షాలు కురవకపోవడంతో రైతాంగం అంతా అగమ్య గోచారంలో కుట్టుమిట్లాడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలు పండే పరిస్థితులు కనబడడం లేదని, దీంతో రైతాంగం మరింత అప్పుల్లోకి కృంగిపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు బ్యాంకుల్లో కట్టిన ఇన్సూరెన్స్‌ను వర్తింపజేసి, రైతులు పొందిన పంట రుణాలను మావి చేసి తిరిగి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగంతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రవీందర్ హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి పద్మశాలి కుల సంఘం ఆర్థిక సాయం

**చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త :**



మండలంలోనికైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే. చింతల చిన్న నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గ్రామ పద్మశాలి కుల సంఘం తరఫున క్రమానుసారంగా అందజేయాల్సిన రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుల సంఘం అధ్యక్షుడు, పెద్దమనిషి చింతల పెద్ద నర్సయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి చింతల చిన్న సదానందం, కుల సంఘం పెద్దల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కులస్తులు ఐక్యతను చాటుతూ బాధిత కుటుంబానికి అండగా నిలిచి, వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుడు చింతల చిన్న నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుల సంఘం నాయకులు, పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

# బిజేపి ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి

గార్ల ఆగష్టు9 ప్రభాతవార్త:




కేంద్రంలోని బిజేపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి కోరారు. బిజేపి ప్రజావ్యతిరేక పాలనను నిరసిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు మండలంలో మద్దివంచ గ్రామంలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్రను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రజా చైతన్య యాత్ర కొత్తతండా పులిగుట్ట తండా రాంపురం ముల్కనూరు, నరసింహుల గూడెం, పెద్ద కిష్టాపురం, చిన్నకిష్టాపురం, సీతంపేట, శేరిపురం, మర్రిగూడెం, ముత్తితండాల గుండా సాగింది. ఈ ప్రచార యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా దేశాన్ని అధోవతి పాలు చేశాడని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రభుత్వ రంగ సంస్థలని కారుచౌకగా అదాని అంబానీలు కట్టబెడు తున్నాడని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయా యని, విద్యా వైద్యం పేదల నుండి దూరం చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సిబిఐ ఈడి ఈసి చివరికి కోర్టులను కూడా తన జేబు సమస్యలుగా మార్చుకొని ప్రశ్నించే గొంతుకలను, ప్రతిపక్షా లు లేకుండా చేయాలని చూస్తున్నారని, మరోవైపు నిత్యావసర, గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ఆధీనంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారని, దేశంలో నీట్ ప్రశ్నా పత్రాల లీకేజీతో 21మంది విద్యార్థులు మరణించారని, లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని, అదే విధంగా దేశంలో రాముడు పేరు చెప్పి రాజ్యాన్ని ఏలుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్, కృష్ణమూర్తి, ధూపాటి జనార్ధన్, మేదరమెట్ల గిరిప్రసాద్, భూక్య హరినాయక్, బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, సింగు రమేష్, మాగం లోకేష్, బోగల్లి కోటేశ్వరి, వేంకటనరసమ్మ, సింగు రాజ్యం, ధారవత్ లక్ష్మి, పుల్ సింగ్, మంగీలాల్, శ్రీనివాస్, ఇల్లుటూరి వెంకన్న, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడద నివారణకు
# కౌన్సిలర్ బేబీ రవి ముందడుగు

మరిపెడ, ఆగష్టు 9;(ప్రభాత వార్త)



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్ బాదావత్ బేబీ రవి ఆధ్వర్యంలో ఆదివారం ఫాగింగ్ నిర్వహించారు. వార్డులోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రాంతాల్లో యంత్రాల ద్వారా దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి కిషన్ నాయక్ కు బైక్ ప్రమాదం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగష్టు 9



బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి గుగు లోత్ కిషన్ నాయక్ బైక్ ప్రమాదానికి గురయ్యారు. శనివారం రాత్రి కిషన్ నాయక్ బర్త్ వేడుకలు ముగించుకొని బయ్యారం మెయిన్ రోడ్డులో రోడ్డు క్రాస్ చేస్తుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం కిషన్ నాయక్ బైక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కిషన్ నాయక్ కు ఎడమ చేతికి బలమైన గాయం అవ్వడంతో చికిత్స నిమిత్తం స్థానికులు హుటాహుటిన మహబూబాబాద్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స నిర్వహించి అబ్జర్వేషన్ ఉంచారన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో కిషన్ నాయక్ బైక్ ధ్వంసమైంది. ఎదురుగా వచ్చిన వాహనదారుడు నిర్లక్ష్యంగా డ్రైవ్ చెయ్యడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం.

## ఘనంగా బంజారాల పవిత్ర తీజ్ పండుగ

మరిపెడ: ఆగష్టు 9;(ప్రభాత వార్త )



మరిపెడ మండలంలోని బోడ తండాలో బంజారాల పవిత్ర తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా మహిళలు సంప్రదాయబద్ధంగా తీజ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీజ్ పండుగ విశిష్టతను, బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బోడ మాంగని శంకర్, వార్డు సభ్యులు బోడ ధర్మ ఇస్లావత్, మాజీ ఉపసర్పంచ్ బోడ బాష తదితరులు పాల్గొని తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి పండుగలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

## ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం

గార్ల ఆగష్టు9 ప్రభాతవార్త:

ఆదివాసి హక్కులకై కొమరం భీం, బీరుసు ముండ పోరాటా లను ఆదర్శంగా తీసుకోని ఉద్యమించాలని ఆలిండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ సక్రు, జడ సత్యనారాయణ లు అన్నారు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా స్థానిక కొమరం భీమ్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు జల్ జంగల్ జమీన్ హమారా నినాదంతో పోరాటాలు కొనసాగించి హక్కులను సాధించుకోవడం జరిగిందని న్నారు. 1/70 చట్టం పిసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం లాంటి వాటిని సాధించుకోగా నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి అటవీ హక్కుల సంరక్షణ నియమాలు 2022 పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి అడవి అటవీ సంపదపై ఆదివాసులకు హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అడవిని అడవిలో ఉన్న సంపదలను దోచిపెడుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు ఖనిజ సంపదను దోచుకోవడానికి అనుమతులు ఇస్తూ అడవిని ధ్వంసం చేస్తున్నారని, ప్రశ్నిస్తే నక్సలైట్లుగా ఎదురు తిరుగుతే ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందాం. అడవిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమికొడదాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిఎంఎస్ మండల నాయకులు సూత్రపు మనోహర్, మానియా, జి మాధవరావు, తాళ్లూరి లక్ష్మీనరసయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ, శ్రీను పాల్గొన్నారు.




# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగష్టు 9.



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని బయ్యారం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసి జెండాను ఎగరవేసి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వర్స ప్రకాష్ దొర, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు అలెం కృష్ణ, జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు చీమల శివకుమార్, బయ్యారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు చింత ప్రసాద్, జగ్గు తండా సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ, కాచనపల్లి సర్పంచ్ యాలం రేవతి, నామలపాడు సర్పంచ్ వర్స దీప, ఇస్లాపురం సర్పంచ్ ఎట్టి సరోజ, కోట గడ్డ సర్పంచ్ కాయం వరలక్ష్మి గ, చెరువు ముందు కొత్తగూడెం సర్పంచ్ కోర్స సుమలత, మొట్ల తిమ్మాపురం సర్పంచ్ బీజ్జ సాంబశివరావు, పోలబోయిన వెంకటేశ్వర్లు, ఈసం వెంకటేశ్వర్లు, ఇర్ప రాజేష్, పూనం రమేష్, ఆదివాసి పెద్దలు తాటి జనార్దన్, కారం ముత్తయ్య ఆదివాసి దొరలు పటేల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ టౌన్, ఆగష్టు 9, ప్రభాత వార్త :



ఆదివాసి హక్కులకై కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ గుగులోత్ శక్రు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహంకు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సక్రు మాట్లాడుతూ నాడు జెల్ జంగల్ జమీన్ హమారా నినాదంతో పోరాటాలు కొనసాగించి హక్కులను సాధించుకోవడం జరిగిందని ఐదవ షెడ్యూల్ 1/70 చట్టం పిసా చట్టం 2006 అటవి హక్కుల చట్టం లాంటి వాటిని సాధించుకో గా నేడు మోడీ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి అటవీ హక్కుల సంరక్షణ నియమాలు 2022 పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి అడవి, అటవీ సంపదపై ఆదివాసులకు ఎలాంటి హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తులకు అడవిని అడవిలో ఉన్న సంపదను దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తితో ఆదివాసుల హక్కులను కాపాడుకుందామని అడవిని దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను తరిమి కొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫోరం నాయకులు చింత వెంకన్న, హలావత్ లింగన్న, టిపిజెసి రాష్ట్ర కో కన్వీనర్ మైన శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, తెలబోయిన కృష్ణ, ట్రైబల్ ఫోరం నాయకులు బుర్రా దేవేందర్, బంగారు కృష్ణ, వట్టం ఉమేష్, ఉప్పలయ్య, వెంకన్న, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం ప్రజల ఆరోగ్యం ప్రధానం

నెల్లికుదురు ఆగష్టు 09 ప్రభాతవార్త:



గ్రామంలో పారిశుద్ధం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు మండలంలోని శ్రీ రామగిరి సర్పంచ్ మాధరి ప్రశాంత్ అన్నారు ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి బ్లీచింగ్ పౌడర్ ప్యాకెట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారుప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు ఇతర కీటకాల వ్యాప్తిని నియంత్రించడం కోసం బ్లీచింగ్ పౌడర్‌ను వినియోగించాలని ప్రజలకు సూచ్నిచారు గ్రామంలోని ప్రతి కుటుంబం బ్లీచింగ్ పౌడర్‌ను కాలువలు, మురుగు ప్రాంతాలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలతో ఉపయోగించాలని గ్రామ అధికారులకు, సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ప్రజల సహకారంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాన్ని నిర్మించడమే లక్ష యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామగిరి సుమన్, వార్డు సభ్యులు , గొల్లపెల్లి వేణు, రామగిరి భీమలత, సంద లలిత కృష్ణ గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ కలశానికి ఘన స్వాగతం పలికిన భక్తులు

**నెల్లికుదురు ఆగష్టు 09 ప్రభాతవార్త:** లోక కళ్యాణం కోరుతూ వికాస తరంగిణి శ్రీ చిన్న జీయర్ స్వామి వద్ద నుంచి వచ్చిన శ్రీరామ హృదయ కలశం మండలంలోని మేచరాజుపల్లికి ఆదివారం చేరుకుంది. మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ నాళ్ళ వేణుమాధవ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ తూర్పాటి శంకరయ్య తో సహా గ్రామస్తులు మంగళహారతులు భాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. గ్రామం శ్రీరామ నామస్మరణతో మారు మోగింది. రైస్ మిల్ సమీపం నుంచి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్దకు తీసుకువచ్చి ఆలయంలో శ్రీరామ హృదయ కలశాన్ని ఆసీనపరిచారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భక్తులు 108 బియ్యపుగింజలను మంగళహారతులు,పూజా ద్రవ్యాలతో సహా శ్రీరామ నామస్మరనతో కలశంలో సమర్పించారు గ్రామం సమృద్ధిగా వర్షాలు కురిసి,పాడి పంటలతో, ప్రజారోగ్యంతో విలసిల్లాలని భగవంతునికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ నాళ్ళ వేణు మాధవ్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం శ్రీరామ హృదయ కలశపూజ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి వెంకన్న గౌడ్, డిఆర్డిఏ డి పి ఎం నాళ్ళ నలిని వేణుమాధవ్, మోహన్ రావు కూరపాటి వెంకటేశ్వర్లు, కారోబార్,దూబర్ల సాయిలు, వికాస తరంగిణి ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చదువుతో ఎదగాలి.. ఐక్యతతో బలపడాలి

- బైండ్ల సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత ఎదగాలి
- బైండ్ల భవన్‌కు రూ.2 కోట్ల నిధులు ఇవ్వాలని సీఎంను కోరాం
- పే బ్యాక్ టు సొసైట్టీ స్ఫూర్తితో సమాజానికి అండగా నిలవాలి
- పిల్లల చదువు మధ్యలో ఆపొద్దు.. ఉన్నత విద్యతో భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి
- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



బైండ్ల సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మరింత ముందుకు సాగాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన బి ఈ ఏ టి ( తెలంగాణ బైండ్ల ఉద్యోగుల సంఘం ) విజన్ మీట్-2026 కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,.. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన తాను పార్లమెంట్ వరకు చేరడానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులే కారణమని అన్నారు. కులవృత్తి ద్వారా ఆదాయం వస్తోందనే కారణంతో పిల్లల చదువును మధ్యలోనే నిలిపివేయవద్దని ఉన్నత విద్య, వృత్తి విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి ఒక్కరూ "పే బ్యాక్ టు సొసైటీ ని అలవర్చుకోవాలని అదే స్ఫూర్తితో సమాజానికి తిరిగి సేవ చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు. బైండ్ల భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కలిసి కోరినట్లు ఎంపీ తెలిపారు. తొలి విడతగా సుమారు రూ.2 కోట్ల వరకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని, త్వరలోనే దీనిపై ప్రభుత్వం నుంచి జీవో వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బి ఈ ఏ టి ను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బైండ్ల ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువతను సంఘంలో భాగస్వాములను చేయాలని డా. కడియం కావ్య కోరారు. సంఘంలో గ్రూపులు, విభేదాలకు తావులేకుండా అందరూ ఒక్కటిగా ముందుకు సాగాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా సంఘం కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేసి సభ్యత్వాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. తమ వద్ద పెద్దగా ఆస్తులు, ఆర్థిక వనరులు లేకపోయినా నిజాయితీ, తెలివితేటలు, ప్రజాబలమే తమ పెట్టుబడి అని ఎంపీ అన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా, తాను ఎంపీగా ప్రజాసేవలో ఉండటం గర్వకారణమన్నారు. రాజకీయ హోదాలు ఉన్నా లేకపోయినా సమాజానికి తన సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఆడపిల్లల చదువుకు తల్లిదండ్రులు ప్రాధాన్యమివ్వాలని ఎంపీ సూచించారు. పిల్లలను ఉన్నతంగా చదివించి వారు జీవితంలో స్థిరపడేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తూ సమాజంలో పరస్పర అనుబంధాలను పెంచుకోవాలని డా. కడియం కావ్య ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఈఏటీ అధ్యక్షుడు చినపాక స్వామి, కోశాధికారి డా. జీలకర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శి జీలకర్ర రామ్మూర్తి, ముఖ్య సలహాదారు కడెం ధనుంజయ, సలహాదారులు డా. జీలకర్ర సోమశేఖర్, చినపాక శ్రీనివాస ప్రసాద్, ఏ. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దరఖాస్తులపై పన్నుల వసూళ్లు ఆపాలి: భూపతి ప్రవీణ్ డిమాండ్

**కమలాపూర్ ప్రభాతవార్త:** మండలంలోని కొన్ని గ్రామపంచాయతీల్లో పెన్షన్ దరఖాస్తు చేసుకునే నిరుపేదల నుండి బలవంతంగా ఇంటి పన్ను, నల్ల పన్ను వసూలు చేస్తున్నారని మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ ఆరోపించారు. పన్ను కడితేనే దరఖాస్తు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారని, ఇంతకంటే దారుణమైన చర్య మరొకటి ఉండదని ఆయన విమర్శించారు.వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగుల పెన్షన్ వస్తే కుటుంబానికి కొంత ఆసరా ఉంటుందని ఆశతో వచ్చే పేదలపై కొందరు సర్పంచులు పన్నుల భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ కోసం వచ్చినప్పుడు మాత్రమే అందినంత వసూలు చేసి వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.గ్రామపంచాయతీకి ఒక వ్యవస్థ ఉందని, ప్రతినెల పన్నులు వసూలు చేసేందుకు సిబ్బందిని ఉపయోగించుకొని ఆదాయం పెంచుకునే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అంతేగాని అత్యంత అవసరంలో ఉన్న పేదల దగ్గర దరఖాస్తు సమయంలో డబ్బులు అడగడం అన్యాయమని తెలిపారు.పెన్షన్ దరఖాస్తుల విషయంలో ఎలాంటి పన్ను వసూలు చేయకుండా వెంటనే దరఖాస్తులు స్వీకరించాలని భూపతి ప్రవీణ్ డిమాండ్ చేశారు. పేదలపై బలవంతపు వసూళ్లు ఆపకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# తొర్రూరు వార్త

## గీతన్న చైతన్య యాత్ర విజయవంతం చేయండి

- ఆముదాలపల్లి మల్లేశం గౌడ్

పరకాల ఆగస్ట్ 9 (ప్రభాతవార్త):



కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం, వృత్తి రక్షణ కోసం నిర్వహిస్తున్న గీతన్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం నాయకుడు ఆమదాలపల్లి మల్లేశం గౌడ్ ,పరకాల పట్టణ అధ్యక్షుడు బండి సదానందం గౌడ్ పిలుపునిచ్చారు.అదివారం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో రాయపర్తి, పులిగిల్ల,,చర్లపల్లి, నర్లాపూర్, వరికోల్ గీతన్న చైతన్య యాత్ర గోడ పత్రికలనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, కల్లు గీత వృత్తి రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీతన్న చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి అనేక విజయాలు సాధించినప్పటికీ, ప్రస్తుతం వారి సమస్యలను ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తోందని విమర్శించారు.50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో 5 ఎకరాల భూమిని కేటాయించి తాటి ఈత చెట్లను పెంచాలన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేయడమే ఈ చైతన్య యాత్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గౌడ సంఘ సభ్యులందరూ ఐక్యంగా పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు మార్క రఘుపతి గౌడ్, పోషాల సమ్మయ్య, కల్లుగీత కార్మిక సంఘం పరకాల మండల ప్రధాన కార్యదర్శి గునిగంటి బుచ్చి రాములు,మండల ఉపాధ్యక్షులు శ్రీధర్ ఆయా గ్రామాల కల్లు గీతా కార్మికులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో నేడు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి శ్రీకారం

- 402 మంది నిరుపేదల సొంతింటి కల సాకారం

**కమలాపూర్: ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సొంతింటి కల నేడు నిజం కానుంది. కమలాపూర్, మర్రిపల్లిగూడెం, గూడూరు గ్రామాల్లో నిర్మించిన 402 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నారు.సోమవారం జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రాం రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల నెరవేరే రోజు వచ్చిందన్నారు. కమలాపూర్ గ్రామంలో 302, మర్రిపల్లిగూడెంలో 50, గూడూరులో 50 ఇళ్లకు పట్టాలను కమలాపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్ నందు అందజేస్తున్నామని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, రెండో విడతలో మరిన్ని ఇళ్లు ఇచ్చి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె నిర్మాణ స్థలాన్ని కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ఝాన్సీ, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

కొత్తగూడ, ఆగస్టు 9, ప్రభాతవార్త

!!!తుడుందెబ్బ మండల కమిటీ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ గ్రౌండ్ నుండి ఆదివాసీలు ర్యాలీ నిర్వహించి కొత్తగూడ సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్,!! ప్రొఫెసర్ బియ్యల జనార్దన్ రావు విగ్రహాలకు పూలమాలలు



వేసి నివాళులర్పించారు. కొమురంభీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు వట్టం ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేసి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి లకు అన్ని రంగాలలో తీవ్ర అన్నాయం చేస్తున్నాయని, ఏజెన్సీ చట్టాలను, హక్కులను, జీవో లను అమలు కాకుండా ఆదివాసీలను అణిచివేతకు గురి చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున్న తుడుందెబ్బ ఉద్యమం ఉంటుందన్నారు. ఐటిడిఏలను బలోపేతం చేయాలని, ఆదివాసీల సాగులో ఉన్న 8 లక్షల పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు మల్లెల రాము,పూనేం సందీప్, మల్లెల రాము, కుంజ నర్సింగ రావు, ఆదివాసీ ఉద్యోగులు వట్టం సాయిలు, చంచ సారయ్య,పూనేం రామచందర్, సువర్ణపాక సమ్మయ్య, ఏంపల్లి సమ్మయ్య, వజ్జ సారయ్య, ఈసం స్వామి, సర్పంచ్ లు మల్లెల భాగ్యమ్మ, వట్టం శ్రీను బాబు, దనసరి ముత్తయ్య, ఈసం పుష్ప,ఆదివాసీ దొర పటేళ్ళు, ఆదివాసీ యువజన సంఘాలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఫౌండేషన్ డే వేడుకలు

కొత్తగూడ, ఆగస్టు 9, ప్రభాత వార్త

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి కుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఫౌండేషన్ డే సందర్భంగా ఆదివారం ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం



మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, వైస్ ఎంపీపీ జంపన్న, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, జనరల్ సెక్రెటరీ ఉపేంద్రచారి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు వజ్జా సాగర్, కుంజ రాకేష్, వైస్ ప్రెసిడెంట్ రాజు, కళ్యాణ్, యాదగిరి కిరణ్, కుమార్ సోషల్ మీడియా సురేష్ హన్ ప్రశాంత్ రెడ్డి వెంకట్ ఈరియా, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఫౌండేషన్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందడి

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

మండలంలోని పలు గిరిజన గ్రామాలలో ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల సందడి నెలకొంది. తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి ఆదివాసి జెండాలను ఎగురవేశారు. గూడూరులో ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో




కొమురంభీమ్ నగర్ కాలనీ నుండి బస్టాండ్ సెంటర్ వరకు తుడుం వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. కొమురంభీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో సీఐ వినయ్ కుమార్ తో పాటు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, ఆదివాసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వరరావు, ఆదివాసి ఉద్యోగ సంఘాల నాయకులు చాపల నాగయ్య, దారం స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో సోలం సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సోలం రాధ ఆదివాసి జెండాను ఎగురవేసారు. మారుమూల అటవీ ప్రాంతంలోని నీలవంచ గ్రామంలో కూడా ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి జెండాను ఎగురవేశారు.

## జలపాతం వద్ద సండే సందడి

గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతం లో ఉన్న భీముని పాదం జలపాతం వద్ద ఆదివారం సందర్శకుల సందడి కొనసాగింది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరద నీరు లేక జలపాతం జలధార నామమాత్రంగానే ఉన్నప్పటికీ సెలవు దినాల్లో సందర్శకుల తాకిడి మాత్రం ఉంటూనే ఉంది. ఈ ఆదివారం కూడా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సందర్శకులు పాల నురగ లాగా జాలువారుతున్న జలధార కింద కేరింతలు కొడుతూ స్నానాలు చేసి పచ్చని ప్రకృతి ఒడిలో ఆనందంగా గడిపి వెళ్లారు.



## గంగారంలో ఆదివాసీ దినోత్సవం

గంగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పచ్చజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తుడుందెబ్బ మండల అధ్యక్షులు పెనక వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం నాగేశ్వరరావు చేతుల మీదుగా నిర్వహించారు.అనంతరం ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముడిగ రామచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షి ంచేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను సమర్థవంతంగా అమలు చేసి ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయాలని వారు కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన ఆదివాసీ సర్పంచులందరికి ఉద్యోగుల సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి పూలబోకేలు అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి నూతన సర్పంచులు కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జెజ్జరి రాము, పలువురు సర్పంచులు, పేసా కమిటీ మండల అధ్యక్షులు ఈక సురేందర్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు భూక్య యాకయ్య, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూక్య యాదగిరి, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముడిగ రామచందర్, దనసరి రాంమూర్తి, మొల్కం లక్ష్మీ ్మనర్సు, ఉద్యోగుల సంఘం నాయకులు యాప బ్రహ్మయ్య, జెజ్జరి వెంకటేశ్వర్లు, జెజ్జరి శివకృష్ణ, చుంచ మహేందర్, ఈసం శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు భూక్య వెంకటయ్య, ఈసం సారయ్య, చింత సారక్క, ఈక తిరుపతమ్మ పాల్గొన్నారు.






## వేడుకగా యువజ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కొడకండ్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలా నిర్వహించారు. ఈసందర్భంగా యువజనకాంగ్రెస్ జెండాను ఆయన ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి, రాష్ట్రయు



వజన కాంగ్రెస్‌అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదేశాలమేరకు ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంవద్ద యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలకాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలిమెట్టు యూత్‌కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతోమంది ముఖ్యమంత్రులు అయ్యారని అని గుర్తుచేశారు. రాజేష్‌నాయక్ మాట్లాడుతూ యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు. యువత కాంగ్రెస్ కి వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అన్ని విధాలుగా పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్, పెద్దవంగర మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, డైరెక్టర్ నాగరాజు, సీనియర్ నాయకులు భిక్షపతి, అందే యాకయ్య, పసునూరి మధు, వెన్నంశ్రీనివాస్, మనోహర్, భూక్య శ్రీను, గఫూర్, అందే మల్లేష్, సుధీర్‌నాయక్, శ్రీకాంత్, సుమన్, దామోదర్, ప్రేమ్ కుమార్, సురేష్, రాజేష్, అజయ్, సోషియల్ మీడియా కో కోఆర్డినేటర్ ఉమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో యువ కాంగ్రెస్ జోష్..!

### - ఘనంగా యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

బచ్చన్నపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో యూత్‌కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహంమధ్య ఆదివారం ఘనంగా జరిగాయి. మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుంచి బచ్చన్నపేటచౌరస్తా వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూత్‌కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి.మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎద్దు హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో యూత్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిందన్నారు. పార్టీబలోపేతానికి యువత మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్యకర్తలు, ప్రజలకు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, జిల్లా నాయకులు దాత్రపు నరేష్, గంగరబోయిన మహేందర్, జ్యోతిభాస్కర్, అంబాల ఆగయ్యగౌడ్, బాలకిషన్, గంగారబోయిన ఐలయ్య, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, ఆముదాల మల్లారెడ్డి, నల్ల మహేందర్‌రెడ్డి, కోడూరి మహాత్మాచారి, కన్రాజ్ రవీందర్, నల్ల మల్లయ్య, కోక్కలకొండ బాబు, సానికరాజు, సూత్రపు రామకృష్ణ, జంగిటి సిద్ధులు, అఖిల్ మాల తదితర కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, గంజాయిపై ఉక్కుపాదం...

## పోలీసుల సంక్షేమం, మహిళల భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యం...





ప్రభాత్‌వార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో: ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ మరియు పోలీసు సిబ్బంది సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఇటీవల డీజీపీ కార్యాలయంలో బెటాలియన్ సిబ్బంది ఆత్మహత్య ఘటనపై స్పందిస్తూ, ఇలాంటివి పునరావృతం కాకుండా లోతైన విశ్లేషణ చేస్తామన్నారు. సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యం కోసం హెడ్‌క్వార్టర్స్‌లో నూతన జిమ్‌ను ప్రారంభించి, అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ కింద సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. గ్రామీణ, చిన్న పట్టణాలకు సైబర్ మోసాలు విస్తరిస్తున్నాయని, పెట్టుబడుల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు, రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల సరిహద్దుల నుండి గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ బ్యూరోలను బలోపేతం, కల్తీ ఆహారంపై దాడులు, మహిళల రక్షణకు భరోసా కేంద్రాల సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. అలాగే భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసులకు అవసరమైన మౌలిక వసతుల కోసం బడ్జెట్ కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో నక్సలైట్ హింసకు గురైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందిస్తామని, భూ వివాదాల్లో చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో మల్టీజోన్1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం డీఐజీ-పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఈగల్ ఎస్పీ గిరిధర్, సీఎస్‌బీ ఎస్పీ సాయిశ్రీ, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏఎస్పీ బట్టాతో పాటు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన ఇతర పోలీసు

# ఈనెల 11న కేయూలో విశ్రాంత అధ్యాపకుల రీయూనియన్



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 9 ప్రభాతవార్త : కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈనెల 11న విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో విశ్రాంత అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో రీయూనియన్ నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఆచార్య ఎ. సదానందం తెలిపారు. విశ్వవిద్యాలయ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.500కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. గత కొంతకాలంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నా తగిన స్థాయిలో నియామకాలు జరగడం లేదని, వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రీయూనియన్‌లో విశ్రాంత అధ్యాపకులు తమ అనుభవాలు, జ్ఞాపకాలను పంచుకోవడంతో పాటు విశ్వవిద్యాలయ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అభివృద్ధిపై చర్చించనున్నారు.

90 ఏళ్లు పైబడిన సీనియర్ విశ్రాంత అధ్యాపకులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించనున్నట్లు తెలిపారు. సంఘం కార్యదర్శి ఆచార్య వి.రవీందర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సమావేశంలో సంఘం బాధ్యులు ఆచార్య సి.హెచ్. సమ్మయ్య, ఆచార్య జి.వీరన్న, ఆచార్య కే. సుధాకర్, ఆచార్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# జల్, జంగల్, జమీన్ కోసం ఐక్యంగా పోరాడుదాం

## ఫసర లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం... తుడుందెబ్బ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ గిరిజన నాయకుల నినాదాలు





గోవిందరావుపేట ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గోవిందరావుపేట్ మండలం మండలంలోని ఫసర, లక్ష్మీపురం గ్రామంలలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తుడుందెబ్బ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు గోంది కిరణ్ ఫసర చౌరస్తాలో జెండా ఆవిష్కరించారు. అలాగే ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సురేష్ ఆధ్వర్యంలో లక్ష్మీ పురం గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో ఊరి పెద్ద బోదెబోయిన ముత్తయ్య జెండాను ఆవిష్కరించారు. "ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ అందరూ ఒకే గొంతుతో నినాదాలు చేశారు. జల్, జంగల్, జమీన్" నినాదంతో యువతకు పిలుపు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సురేష్ మాట్లాడుతూ, గొంది కిరణ్ ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం జల్, జంగల్, జమీన్ నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని, అందరం ఐక్యంగా ముందుకు సాగాలి. మన సంస్కృతి, భూమి, అడవిని కాపాడుకోవడమే మన కర్తవ్యం అని ఆయన అన్నారు. ఆదివాసీల జీవన విధానం, ప్రకృతి పరిరక్షణ నేటి సమాజానికి ఆదర్శమని, ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులకు చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంజా నారాయణ, ఉపసర్పంచ్ ఎట్టి వెంకటేష్, ఆగబోయిన సారయ్య, దుగ్గి నారాయణ, డా. తిరుపతి, వాసం వెంకటేశ్వర్లు, కల్తీ నారాయణ, రేగ నాగేశ్వరరావు, ఎట్టి రాజు యూత్ ఉపాధ్యక్షులు ఎట్టి శ్రీనాథ్ ,మండల ప్రధాన కార్యదర్శి చింత వెంకటప్రసాద్, మండల ఉపాధ్యక్షులు చేరుకుల జితేంద్ర, బోదెబోయిన నవీన్, గ్రామ పూజారి కల్తీ సాంబయ్య, వార్డ్ నెంబర్ చెరుకుల బుచ్చి రామక్క, ఆశ వర్కర్ చెరుకుల చంద్రకళ, అంగన్వాడి టీచర్ తగిడి లక్ష్మీ, కల్తీ సమ్మయ్య, యాదవ సంఘం గ్రామ పెద్ద జల్లల జంపయ్య, ..నేతకాని హక్కుల పోరాట సమితి గ్రామ పెద్దలు గాంధర్ల బాబు, జాడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు. చివరగా గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే గుస్సాడి, డప్పు నృత్యాలు ప్రదర్శించి కార్యక్రమాన్ని ముగించారు.

# పైడిపల్లి లో బండరాళ్ల తొలగింపు

వరంగల్ సిటీ ఆగస్టు 9 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలో వాహనదారులకు తలనొప్పిగా మారిన బండ రాళ్ళను తొలగించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు పైనే ఉన్న బండరాళ్లు వాహనదారులకు ఇబ్బంది కారంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జన్ను అరుణాకర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు జన్ను అరుణాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు అడ్డంగా ఉన్న బండరాళ్ళను భారీ యంత్రాల సహాయంతో తొలగించి, గుంతలు పూడ్చి వేశారు. రవాణాకు ఇబ్బంది లేకుండా వాహనాలు వెళ్లేలా చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సుధాకర్, జన్ను సురేందర్, జన్ను ఎల్లయ్య, బోయిని ఐలయ్య, శ్రీపతి మోహన్, లింగం శ్రీనివాస్, ఇటుకాల సాంబయ్య, రిటైర్డ్ టీచర్ కునుమల్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



# పీడీఎస్‌యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 9 ప్రభాతవార్త :



ఆదివాసీల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిరక్షించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్ ఎదుట పి.డి.ఎస్.యు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా, కొమరం భీమ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ మాట్లాడుతూ ..5, 6వ షెడ్యూల్, ఇఎస్ఎ, 1/70చట్టం, అటవీ హక్కులచట్టం2005లను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం ఆదివాసీలు చేస్తున్న పోరాటాలకు పి.డి.ఎస్.యు. మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు, విద్యార్థులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.